
RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 321, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 24 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-

## డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్



- సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా ఫేక్ న్యూస్ క్లిప్పుల ప్రచారం
- ఇది పోలీసు వ్యవస్థ విశ్వసనీయతపై జరుగుతున్న దాడి అని హరీశ్ రావు ఆరోపణ
- ఫేక్ న్యూస్ వెనుక ఉన్నవారికి సీఎం అండదండలు ఉన్నాయా అని ప్రశ్న
- దుష్ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు

- ★తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడేది లేదన్న సీఎం రేవంత్
- ★నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన
- ★కాళేశ్వరం ప్రాజెక్టును వృధాగా పోనివ్వమని స్పష్టం
- ★రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ
- ★దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. మిగతా.. 2లో

## 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు



- ఏఐసీసీకి ఏటీఎంలా తెలంగాణను మార్చినట్లు సీఎం ఒప్పుకొన్నారు
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు
- ఈ రెండేళ్లలో అప్పుగా రూ.3 లక్షల కోట్లను తెచ్చింది
- రాష్ట్రంలో ఒక్క ఇటుకను కూడా పేర్చిన దాఖలాలు లేవు

హైదరాబాద్: ఏఐసీసీకి తెలంగాణను ఏటీఎంలా సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఈ విషయాన్ని చెబుతున్నామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా మిగతా.. 2లో

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్



- రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఈ ఘటనలో పలువురు మృతి, 13 మందికి పైగా అస్వస్థత
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- ల్యాబ్ రిపోర్టుల తర్వాత నిందితులపై కఠిన చర్యలని స్పష్టం



### ప్రభుత్వ వైఫల్యమే కారణం..
## కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్

- రాజమండ్రిలో కల్తీ పాలతో నలుగురి మృతి!
- ఈ ఘటనపై మాజీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి
- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ
- ఒకే పాల వ్యాపారి నుంచి పాలు కొన్న బాధితులు
- పలువురి పరిస్థితి విషమం.. ఆసుపత్రిలో చికిత్స

అమరావతి: రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మిగతా.. 2లో

# శ్రీవారి లడ్డూ కల్తీపై పూర్తి వివరాలను నేడు అసెంబ్లీలో వెల్లడిస్తాం

### ఆధారాలు సహా అన్నీ బయటపెడతామని వెల్లడి

- శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బయటపెడతామన్న నారా లోకేశ్
- రాజకీయలబ్ధి కోసం దేవుడిని రోడ్డు మీదకు తీసుకువస్తున్నారని మండిపాటు



తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారానికి సంబంధించి కీలక వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బహిర్గతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సోమవారం ప్రారంభమైన ఎనిమిదవ రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మిగతా.. 2లో

# ఏపీ మోడల్‌గా ఉండాలి

### తపాలాశాఖ సేవలను మరువలేం

- జీడీఎస్‌ల ద్వారా రాష్ట్రప్రభుత్వ పౌరసేవలు
- ఏపీలో ఎలక్ట్రిక్ సైకిల్ మోడల్‌కు శ్రీకారం చుట్టండి
- గుంటూరులో గ్రామీణ డాక్‌సేవక్ సమ్మేళనంలో సీఎం చంద్రబాబు



అమరావతి: 'ప్రపంచమంతా నిపుణులను పంపి అధ్యయనం చేయించి జీడీఎస్ వ్యవస్థను మెరుగ్గా తీర్చిదిద్దుతానని జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. ప్రతి జీడీఎస్‌కు ఎలక్ట్రిక్ సైకిల్ ఇస్తామన్నారు. ఏపీని మోడల్‌గా తీసుకుని ఆ ప్రాజెక్టును అమలుచేయాలని కోరుతున్నా. రాష్ట్రప్రభుత్వ సేవలను గ్రామీణ డాక్ సేవక్‌ల ద్వారానే ఇచ్చేలా కేంద్రమంత్రులిద్దరూ డ్రైవ్ చేయాలి' అని సీఎం కోరారు 'తపాలాశాఖ సేవలను ఎప్పటికీ మరువలేం. 150 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ వ్యవస్థ దేశానికి స్వాతంత్ర్యం రాక ముందునుంచీ పనిచేస్తోంది. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ సమరయోధుల మధ్య లేఖలు, పత్రికలు, మనియార్డర్లు చేరవేయడంలో తిరుగులేని పాత్ర పోషించింది. ఇప్పుడూ సరైన లక్ష్యాలు, మార్గనిర్దేశనం చేస్తే గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు చేయగలరు. ఆ దిశగా పనిచేస్తూ దేశంలో పటిష్ఠమైన లాజిస్టిక్ వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రప్రభుత్వ పౌరసేవలన్నీ జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్)ల ద్వారా అందించేందుకు అనువైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా తపాలాశాఖతో తన అనుబంధాన్ని, దేశచరిత్రలో గ్రామీణ డాక్‌సేవక్‌ల భాగస్వామ్యాన్ని వివరించారు. 'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. మిగతా.. 2లో

# పెద్దల సభ కు ఎవరు..?

- రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజ్యసభపై చర్చ... అధిష్ఠానం కోటాలో సింఘ్వికి రెన్యువల్
- మరో స్థానం కోసం తీవ్ర పోటీ... ఎస్టీ, బీసీ, రెడ్డి సామాజిక వర్గాలకు అవకాశం?
- రేసులో లంబాడా నేత బెల్లయ్య నాయక్
- బీసీ కోటాలో సీనియర్ నేత వీహెచ్‌కు చాన్స్... పరిశీలనలో మధుయాష్కీ పేరు
- ఎమ్మెల్సీ పదవి వదులుకోవాల్సి వస్తే రాజ్యసభకు మహేశ్‌గౌడ్?
- రెడ్డి వర్గానికి ఇవ్వాల్సి వస్తే పరిశీలనలో వేం నరేందర్‌రెడ్డి, కోదండరెడ్డి పేర్లు



హైదరాబాద్: ఈసారి రాష్ట్రం నుంచి పెద్దల సభ కు ఎవరు వెళ్తారన్న చర్చ ఇప్పుడు అధికార కాంగ్రెస్‌లో జోరుగా సాగుతోంది. ప్రస్తుతం రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అభిషేక్ మను సింఘ్వి (కాంగ్రెస్), కేఆర్ సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్)ల పదవీ కాలం ఏప్రిల్ 9తో ముగియనున్న నేపథ్యంలో వారి స్థానంలో ఏర్పడే ఖాళీల భర్తీ కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ ఇటీవల షెడ్యూల్ విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 5లోపు నామినేషన్లు మిగతా.. 2లో




## మమతా బెనర్జీ నాయకత్వంతోనే ఇండియా కూటమికి మనుగడ

- కాంగ్రెస్ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు
- సారథ్యం దీదీకి అప్పగించాలని రాహుల్ గాంధీకి సూచన
- ఎంపీ పదవి కోసమే అయ్యర్ తాపత్రయం అంటూ మండిపడ్డ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్

2లో

## ట్రంప్ కొత్త సుంకాల అమలుపై సందిగ్ధత

### 15 శాతం టారిఫ్ లు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్




- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై ఇంకా సంతకం చేయని అమెరికా అధ్యక్షుడు
- సుప్రీంకోర్టు తీర్పు ఎఫెక్ట్ తో రేపటి నుంచి ప్రతీకార సుంకాలు బంద్

## తిరుమల అప్‌డేట్: 25 కంపార్ట్‌మెంట్లలో భక్తులు.. భారీగా హుండీ ఆదాయం




- తిరుమలలో భారీగా కొనసాగుతున్న భక్తుల రద్దీ
- సర్వదర్శనానికి సుమారు 15 గంటల సమయం

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై
# సీఎం చంద్రబాబు సీరియస్

అమరావతి: రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి పలువురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులను తీవ్రంగా ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. రాజమండ్రిలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్, లాలాచెరువు ప్రాంతాల్లో కల్తీ పాలు సేవించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురైదుగురు మరణించగా, 13 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో చాలామంది కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో (అనూరియా) బాధపడుతున్నట్లు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పాలు సరఫరా చేసిన కొరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే విక్రేతను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అధికారులు ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 106 కుటుంబాలపై సర్వే చేపట్టారు. 75 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలతో పాటు, పాల శాంపిళ్లను సేకరించి పరీక్షల కోసం విశాఖపట్నం ల్యాబ్‌కు పంపారు. ఈ ల్యాబ్ నివేదికలు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ప్రభుత్వ వైఫల్యమే కారణం..
# కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్

మొదటి పేజి తరువాయి

మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆహార భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని జగన్ ఆరోపించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగాలని, అవసరమైతే నిపుణులైన వైద్య బృందాలను పంపాలని జగన్ కోరారు. ఆహార భద్రత తనిఖీలను కట్టుదిట్టం చేసి, పాల వంటి నిత్యావసరాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని లాలా చెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా నలుగురు మరణించారు. మూత్రం రాకపోవడం (అనూరియా) లక్షణాలతో వీరు మృతి చెందగా, దీనికి కల్తీ పాలే కారణమని అనుమానిస్తున్నారు. ఆదివారం రాత్రి ఎస్. శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) మరణించారు. అంతకుముందు మరో ఇద్దరు చనిపోయారు. ఈ నెల 15 నుంచి సుమారు 14 మంది అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నారు. బాధితులంతా ఒకే పాల వ్యాపారి వద్ద పాలు కొనుగోలు చేయడంతో కల్తీ జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్

హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. "పోలీసుల అంతు చూసేదాకా వదలబోము" అంటూ తన పేరిట ఓ ఫేక్ వీడియో క్లిప్ సర్క్యులేట్ అవుతుండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ అండదండలు ఉన్నాయా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ డీజీపీ గారూ, పోలీసులను, ప్రజలను రెచ్చగొట్టి, తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా కొన్ని ఫేక్ న్యూస్ క్లిప్పులను ప్రచారంలోకి వదులుతున్నారు. ఇది నేరుగా సంస్థాగత విశ్వసనీయతపై చేస్తున్న దాడి. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుంటారా? లేదంటే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇలాగే అడ్డుఅదుపు లేకుండా వదిలేస్తారా? ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి గారి కింద ఈ దుష్ప్రచారం చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఉన్నందువల్లే మీరు ఇలా ఎంపిక చేసుకుని మరీ మౌనంగా ఉంటున్నారా? పోలీసు శాఖ గురించి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి
# రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు

హైదరాబాద్: ఏఐసీసీకి తెలంగాణను ఏటీఎంలా సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఈ విషయాన్ని చెబుతున్నామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా ఒప్పుకొన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు. రైతులు, మహిళలు, యువత, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చిన 420 హామీల అమలుకు నిధులు లేవని సాకులు చెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు లేవంటున్న ప్రభుత్వం.. ఈ రెండేళ్లలో అప్పుగా రూ.3 లక్షల కోట్లను తెచ్చింది. రాష్ట్రంలో ఒక్క ఇటుకను కూడా పేర్చిన దాఖలాలు లేవు. ప్రజల సొమ్మును ప్రజాప్రయోజనాలకు వాడకుండా పక్కదారి పట్టిస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లను, లగచర్ల గిరిజన భూములను, చివరకు హెచ్‌సీయూ విశ్వవిద్యాలయ భూములను కూడా వదలడం లేదు. హిల్ట్ పాలసీ పేరిట పరిశ్రమల భూములను లూటీ చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి తన పదవిని కాపాడుకోవడం, దిల్లీకి సంచులు మోయడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మమతా బెనర్జీ నాయకత్వంతోనే
# ఇండియా కూటమికి మనుగడ

ఢిల్లీ: ప్రతిపక్షాల 'ఇండియా' కూటమిపై కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమికి బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీయే అసలైన నాయకురాలని, ఆమె లేకపోతే కూటమి ఉనికే ఉండదని ఆయన పేర్కొన్నారు. నాయకత్వ బాధ్యతలను ప్రాంతీయ పార్టీలకు వదిలేయాలని ఆయన రాహుల్ గాంధీకి సూచించారు. గతంలో ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీ మణిశంకర్ అయ్యర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆయన కేరళ సీఎం పినరయి విజయన్‌ను కూడా ప్రశంసించడంతో కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు.

అయ్యర్ ఏమన్నారంటే..

కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అయ్యర్, విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కూటమి నాయకత్వ బాధ్యతల్లో ప్రాంతీయ పార్టీల నేతలకు అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీకి ఆయన హితవు పలికారు. ఈ కూటమికి మమతా బెనర్జీ వెన్నెముక వంటి వారు. ఆమె లేని 'ఇండియా' కూటమిని ఊహించలేమని వ్యాఖ్యానించారు. స్టాలిన్, మమతా దీదీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్ వంటి నేతలు కూటమిని నడిపించే సామర్థ్యం ఉన్నవారని మణిశంకర్ అయ్యర్ అభిప్రాయపడ్డారు.

భగ్గుమన్న బెంగాల్ కాంగ్రెస్..

అయ్యర్ వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్ రాయ్ చౌదరి మాట్లాడుతూ.. అయ్యర్‌కు పార్టీ కార్యకలాపాలతో సంబంధం లేదని తేల్చిచెప్పారు. "మమతా బెనర్జీ తెర వెనుక బీజేపీకి సహకరిస్తున్నారని అయ్యర్‌కు తెలియదా? రాజ్యసభ సీటు కోసమే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారేమో అని మాకు అనుమానంగా ఉంది" అని చౌదరి విమర్శించారు. కాగా, ప్రస్తుతం తమ దృష్టి అంతా బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడించడంపైనే ఉందని, అయ్యర్ వంటి సీనియర్ నేతల వ్యాఖ్యలపై ఇప్పుడు స్పందించలేమని టీఎంసీ నాయకుడు కునాల్ ఘోష్ పేర్కొన్నారు.

# ట్రంప్ కొత్త సుంకాల అమలుపై సందిగ్ధత
## 15 శాతం టారిఫ్ లు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్




అమరావతి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇతర దేశాల ఉత్పత్తులపై విధించిన వివాదాస్పద టారిఫ్ ల (సుంకాలు)కు బ్రేక్ పడింది. ట్రంప్ నిర్ణయాలు చట్టవిరుద్ధమని ఆ దేశ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇవ్వడంతో నేటి నుంచి ఆ వసూళ్లను నిలిపివేస్తున్నట్లు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం అధికారికంగా ప్రకటించింది.

నేటి నుంచే నిలిపివేత..

'అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం' (ఐఈఈపీఏ) కింద ఇప్పటివరకు వసూలు చేస్తున్న టారిఫ్‌లను అమెరికా కాలమానం ప్రకారం ఫిబ్రవరి 24వ తేదీ అర్ధరాత్రి 12:01 గంటల నుంచి నిలిపివేస్తారు. ఈ పరిణామంతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు 15 శాతానికి తగ్గే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. ఇప్పటివరకు దిగుమతిదారులు చెల్లించిన వేల కోట్ల టారిఫ్ సొమ్మును తిరిగి చెల్లిస్తారా (రిఫండ్) లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

ట్రంప్ పంతం..

సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టిన ట్రంప్.. ఎలాగైనా 15 శాతం సుంకాలు అమలు చేస్తానని మళ్ళీ ప్రకటించారు. అయితే దీనికి సంబంధించిన అధికారిక 'ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్' ఇంకా వెలువడకపోవడంతో కొత్త టారిఫ్‌లు రేపటి నుంచి అమలవుతాయా లేదా అన్నది సందిగ్ధంలో పడింది.

# ఏపీ మోడల్‌గా ఉండాలి

మొదటి పేజి తరువాయి

'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. నేను చదువుకునే రోజుల్లో మేమంతా పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం. ఉత్తరాలు పంపాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా పోస్టాఫీసుకు వెళ్లేవాళ్లం. ఏ వార్త అందాలన్నా, పార్సిల్ తేవాలన్నా పోస్టే ఆధారం. అలాంటి గ్రామీణ డాక్‌సేవక్‌ల సేవలు దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. స్టాన్‌ఫర్డ్, హార్వర్డ్ వర్సిటీల్లో చదివిన జ్యోతిరాదిత్య సింధియా కేంద్రమంత్రిగా ఉండడం గొప్ప విషయం. ఆయన కుటుంబంతో నాకు, తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు విడదీయరాని అనుబంధం ఉంది' అని పేర్కొన్నారు.

'దేశంలో 1.64 లక్షల పోస్టాఫీసుల్లో 3 లక్షల మంది గ్రామీణ డాక్‌సేవక్‌లు ఉన్నారు. మన రాష్ట్రంలో 9,100 పోస్టాఫీసుల్లో 17వేలకు పైగా జీడీఎస్‌లు ఉన్నారు. నేను పెట్టిన సూపర్-6 సూపర్‌హిట్ అవడానికి ప్రధాన కారణం మీరు. 33% డీబీటీ మీ ద్వారానే జరిగింది. బ్యాంకింగ్, బీమా సేవలు, డీబీటీ అనుసంధాన సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, పౌరసేవలు, ఈ-కామర్స్ లాజిస్టిక్ సేవలు.. ఇలా అనేకం మీద్వారా అందుతున్నాయి. జ్యోతిరాదిత్య సింధియా మీకో డ్రెస్‌కోడ్ డిజైన్ చేసి మీ గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. డబ్బులే కాదు. గౌరవం కూడా ఉండాలి. జీడీఎస్‌లు జాతి కోసం, ప్రధాని మోదీ వికసిత భారత్ 2047 కోసం పనిచేస్తున్నారు. 11 ఏళ్లలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన మనం.. అందరం కలిసి పనిచేస్తే 2047కు తప్పకుండా మొదటిస్థానాన్ని అందుకుంటాం. యంత్రాలు, ఏఐ ఏది వచ్చినా మానవస్పర్శకు ప్రత్యామ్నాయం కాదు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ఏ పార్సిల్ వెళ్లాలన్నా మీరుండాల్సిందే. ఇంత గొప్ప వ్యవస్థకు ఒక విజన్ ఇచ్చి మార్గనిర్దేశం చేస్తే అద్భుతాలు చేయగలరు. వికసిత భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్‌కు వెన్నెముకగా మారగలరు' అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## శ్రీవారి లడ్డూ కల్తీపై పూర్తి వివరాలను
# నేడు అసెంబ్లీలో వెల్లడిస్తాం

గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవానికి జరిగిన మహాపచారంపై పూర్తి వివరాలను రేపు సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో దోషులెవరో, కల్తీ నెయ్యి వినియోగం వెనుక ఉన్న వాస్తవాలేమిటో ఆధారాలతో బయటపెడతామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చట్టసభకు రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం శాసనసభ్యులుగా వారి ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. "అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరు" అంటూ వైసీపీ నేతలకు చురకలంటించిన ఆయన... సభను బహిష్కరించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం దేవుడిని సైతం రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరమని, దేవుడి ఫొటోలతో చట్టసభల ప్రాంగణంలో ర్యాలీలు చేయడం అత్యంత అభ్యంతరకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఇప్పటికే తన విచారణను పూర్తి చేసి నివేదికను అందజేసింది. అయితే తమ తప్పేమీ లేదని, ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని వైసీపీ నేతలు వాదిస్తున్న తరుణంలో... ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టబోయే నివేదికపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

# అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టార్గెట్ చేస్తున్నారు: విజయ్

: ప్రభుత్వాల అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తూ.. వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నందుకే అందరూ తనను లక్ష్యంగా చేసుకుంటున్నారని టీవీకే చీఫ్ విజయ్ ఆరోపించారు. తమ పార్టీ నిర్వహించే బహిరంగ సభలకు కూడా డీఎంకే ప్రభుత్వం అనుమతి ఇవ్వట్లేదన్నారు. అందువల్లే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలవలేకపోతున్నానని వెల్లడించారు. టీవీకే ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా.. వెనక్కి తగ్గనని అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. వేలూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో విజయ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అవినీతి, నేరాలను అరికట్టడంలో స్టాలిన్ ప్రభుత్వం విఫలమయ్యిందని విజయ్ ఆరోపించారు. త్వరలో జరగనున్నవి ఎన్నికలు కాదని తమిళనాడు ప్రజలకు, అవినీతి ప్రభుత్వానికి మధ్య యుద్ధమని అన్నారు. ఈ యుద్ధంలో ప్రజలే విజయం సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో తనను ఎలాగైనా ఓడించాలనే ఆలోచనతో స్టాలిన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్లేనని అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం భాజపాతో పొత్తు పెట్టుకోవాలని చూస్తుందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం ఆ పార్టీ నేతలకు అలవాటేనని దుయ్యబట్టారు.

## డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో
# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

దిల్లీ: లావాదేవీల్లో ఓటీపీలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దని, కాలాలకు అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి అని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఓటీపీలనే కాదు.. ఆధార్ సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు. డిజిటల్ అరెస్టులు, ఆర్థిక మోసాల బారినపడి అనేకమంది తమ జీవితకాల సంపాదనను పోగొట్టుకుంటున్నారు. 'మీ ఖాతాదారును తెలుసుకో' (కేవైసీ) అనే నిబంధనను పూర్తి చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకు శాఖలకు వెళ్లి, లేదా బ్యాంకు యాప్‌లలో, ఇతరత్రా అధికారిక వేదికల ద్వారానే దీనిని పూర్తిచేయాలి. పింఛన్, రాయితీ, బీమా సొమ్ము, యూపీఐ.. అన్నీ బ్యాంకు ఖాతాతో అనుసంధానమై ఉన్నాయి. అందుకే బ్యాంకులు తరచూ కేవైసీ, రీ-కేవైసీ కోసం అడుగుతుంటాయి. మోసగాళ్లు ఈ విషయంలోనూ తప్పుడు కాల్స్, ఎస్ఎంఎస్‌లు, మోసపూరిత లింకుల ద్వారా రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు" అని మోదీ వివరించారు.

మన సాంకేతికత ఆశ్చర్యపరిచింది .. ఏఐ శిఖరాగ్ర సదస్సు ప్రపంచ దేశాలను ఆకర్షించిందని, మన సాంకేతికత వాటిని ఆశ్చర్యపరిచిందని మోదీ చెప్పారు. ఏఐ వినియోగంలో ఇదొక కీలక మలుపు అవుతుందన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కేరళకు చెందిన 10 నెలల చిన్నారి అలిన్ షెరిన్ అవయవాలను దానం చేయడానికి ముందుకొచ్చిన తల్లిదండ్రులను ప్రశంసించారు. టి-20 ప్రపంచ కప్‌లో భారత మూలాలున్న క్రికెటర్లు ఇతర దేశాల తరఫున ఆడి రాణిస్తుండటం ప్రజలకెంతో ఆనందాన్నిస్తోందని చెప్పారు. రాష్ట్రపతిభవన్‌లో బ్రిటిష్ ఆర్కిటెక్ట్ లుట్యెన్స్ విగ్రహం స్థానంలో భారతదేశ తొలి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారి విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించనున్నామని చెప్పారు.

పిల్లలు పరీక్షల యోధులు ... పిల్లలంటే పరీక్షల యోధులని, మార్కుల పత్రమే వారి విలువకు ప్రామాణికం కాదని మోదీ చెప్పారు. 'చదివినవన్నీ గుర్తుంటాయా లేదా? జవాబులు రాయడానికి సమయం సరిపోతుందా? అనే సందేహాలు తలెత్తడం సహజం. మీరు మాత్రమే కాదు.. ప్రతి తరంలోని పిల్లలూ ఎదుర్కొనే పరిస్థితే ఇది. మీపై మీరు నమ్మకం ఉంచండి' అని చెప్పారు.

# తిరుమల అప్‌డేట్: 25 కంపార్ట్‌మెంట్లలో భక్తులు..

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం భక్తులు 25 వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 15 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆదివారం మొత్తం 76,506 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 28,049 మంది తలనీలాలు సమర్పించుకోగా, హుండీ ద్వారా రికార్డు స్థాయిలో రూ. 4.20 కోట్ల ఆదాయం లభించింది. అంతకుముందు రోజు (శనివారం) 82,043 మంది భక్తులు దర్శనం చేసుకోగా, రూ. 3.74 కోట్ల ఆదాయం వచ్చిన విషయం తెలిసిందే. శనివారంతో పోలిస్తే భక్తుల సంఖ్య స్వల్పంగా తగ్గినా, హుండీ ఆదాయం పెరగడం గమనార్హం.

# బంగారం, వెండి దిగుమతులపై ఆందోళన లేదు

ముంబయి: దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేస్తుండడమే బంగారం ధరల పెరుగుదలకు కారణమని చెప్పారు. బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాంకులు తమ కోర్ బిజినెస్‌పై దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ సూచించారు. బీమా ఉత్పత్తులను మిస్ సెల్ చేయొద్దన్నారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా టారిఫ్‌ల అంశం ప్రస్తావనకు వచ్చింది. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల వల్ల భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోతోందని మీడియా ప్రశ్నించగా.. వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ అన్నారు. దీనిపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు నిర్ణయం అవుతుందన్నారు.

ఐడీఎఫ్‌సీ ఫస్ట్‌లో మోసంపై ఆర్‌బీఐ.... హరియాణాలోని చండీగఢ్ ఐడీఎఫ్‌సీ బ్యాంక్ శాఖలో జరిగిన రూ.590 కోట్ల మోసం ఘటనపై ఆర్‌బీఐ స్పందించింది. ఈ అంశాన్ని తాము పరిశీలిస్తున్నామని, ఇందులో వ్యవస్థీకృత మోసం ఏమీ గుర్తించలేదని గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. హరియాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖాతాల్లో తమ ఉద్యోగులు, ఇతరులు చేసిన రూ.590 కోట్ల మోసాన్ని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ బయటపెట్టిన సంగతి తెలిసిందే

# పెద్దల సభ కు ఎవరు..?



ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 5లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. అసెంబ్లీలో బలాబలాల ప్రకారం ఈ రెండు స్థానాలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి వచ్చే అవకాశాలుండటంతో అధికార పార్టీ ఎవరిని రాజ్యసభకు పంపుతుందన్నది చర్చనీయాంశమవుతోంది. అయితే, ఈ రెండింటిలో ఒకటి అధిష్టానం కోటాకు వెళ్లనుంది. తెలంగాణకు సంబంధించిన కీలక కేసుల్లో న్యాయవాదిగా ఉన్న ఆ పార్టీ నేత సింఘ్విని రాష్ట్రం నుంచి మరోమారు పెద్దల సభకు పంపే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇక, రెండో స్థానం కోసం తీవ్ర పోటీ నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్‌లోని పలువురు నేతలు ఎవరికి వారు రాజ్యసభ కోసం ప్రయత్నాలు చేసుకుంటుండగా, ఈసారి రెడ్డి, బీసీ, ఎస్టీ వర్గాల్లో ఒకరికి చాన్స్ ఉందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.

ఎవరిని పంపుతారో?

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు దఫాలుగా ముగ్గురిని (రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వి) రాజ్యసభకు పంపింది. ఈ జాబితాలో రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వి ఉన్నారు. సింఘ్వికి రెన్యువల్ కావడం దాదాపు ఖరారు కాగా, రెండో సభ్యుడిగా రాష్ట్రం నుంచి రెడ్డి, బీసీ లేదంటే ఎస్టీ వర్గాల నేతల పేర్లను పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గంలో స్థానం లేని లంబాడా సామాజిక వర్గానికి ఈ సీటు కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో గణనీయ సంఖ్యలో ఓటర్లున్న లంబాడా సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం లేకపోవడం, ఇప్పటివరకు నల్లగొండ జిల్లాకు చెందిన శంకర్‌నాయక్‌ను మాత్రమే ఎమ్మెల్సీగా నియమించడం, కార్పొరేషన్ చైర్మన్ల విషయంలో పెద్దగా ప్రాధాన్యం కల్పించని నేపథ్యంలో ఈసారి బంజారా నాయకుడిని పెద్దల సభకు పంపే విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం.

ఈ కోటాలో తెలంగాణ ఉద్యమకారుడు, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ చైర్మన్, ప్రస్తుత ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమకారుడిగా ఆయనకు అటు బంజారా సామాజిక వర్గంలోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ గుర్తింపు కూడా ఉంది. సీఎం రేవంత్ ఆశీస్సులు కూడా ఆయనకున్నాయని, రాహుల్ కోటరీలో తనకున్న సంబంధాలతో ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని బెల్లయ్య ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పేరు కూడా వినిపిస్తోంది.

రేసులో పలువురు

సామాజిక సమీకరణల్లో భాగంగా బీసీలకు మరో అవకాశం ఇచ్చే అంశాన్నీ కాంగ్రెస్ పరిశీలిస్తోంది. ఈ జాబితాలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, అధిష్టానంతో సన్నిహిత సంబంధాలున్న టీపీసీసీ ప్రచార కమిటీ మాజీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పేర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం అంశాన్ని ఎజెండాగా చేసుకుని వెళుతున్న కాంగ్రెస్... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తోందని, ఇప్పటికే పలు కీలక స్థానాల్లో ఆయా వర్గాల నేతలను నియమించిన నేపథ్యంలో ఈసారి రాజ్యసభకు అగ్రవర్ణాలకు చెందిన నాయకులను పంపుతారనే చర్చ కూడా జరుగుతోంది. ఇందులో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతల పేర్లు తెరపైకి వస్తున్నాయి. రేవంత్‌కు అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి పేరు ఈ జాబితాలో ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి కూడా ఇప్పటికే ఢిల్లీ పెద్దలను కలిసి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి కూడా తన సేవలకు గుర్తింపుగా పెద్దల సభకు పంపుతారని ఆశిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గ రాజకీయ పరిణామాల్లో అసంతృప్తితో ఉన్న సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి పేరును కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం. వీరితో పాటు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఉప రాష్ట్రపతిగా ఇండియా కూటమి నుంచి పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తున్నా ఆయన రాజకీయ అడుగు వేస్తారా అన్నది తేలాల్సి ఉంది. అయితే, ఆయన్ను ఒప్పించేందుకు రేవంత్‌రెడ్డి యత్నిస్తున్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఇక, మరో ట్విస్ట్ ఏమిటంటే.. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్ పేరు కూడా రాజ్యసభ రేసులో వినిపిస్తోంది. మంత్రిగా అజహరుద్దీన్ బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు కావస్తోంది. మరో రెండు నెలల్లో ఆయన ఎమ్మెల్సీ లేదంటే ఎమ్మెల్యేగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. కానీ, ఆయనను ఎమ్మెల్సీగా నియమించే విషయం ఇప్పటివరకు ఎటూ తేలలేదు. ఈ నేపథ్యంలో అవసరమైతే మహేశ్‌గౌడ్‌ను రాజ్యసభకు పంపి, ఆయన స్థానంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా అజహరుద్దీన్‌ను ఎంపిక చేసే అవకాశాలను కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం



# నీటి హక్కులపై
# రాజీ ప్రసక్తే లేదు

రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్, హరీశ్ రావు తమ విలువైన సలహాలు ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదాలు ఉండేవి కావని సీఎం చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. "కాళేశ్వరం వారి సొంత ఆస్తి కాదు. అది ప్రజల డబ్బు. దాన్ని వృథాగా పోనివ్వం. తిరిగి వినియోగంలోకి తెస్తాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ, రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 6,000 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

భూ సేకరణకూ నిధుల కొరత

దేవాదుల ప్రాజెక్టును 2001లో నాటి ఉమ్మడి రాష్ట్ర సీఎం చంద్రబాబు మొదలు పెట్టారు. నాటి నుంచి నేటి వరకు పనులు కొనసాగుతూనే ఉన్నాయి. భూసేకరణకు నిధులు ఇవ్వడానికీ వెతుక్కునే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంపై రూ.8.11 లక్షల కోట్లు అప్పుల భారం ఉంది. 70-80 శాతం పనులైన నిర్మాణాల పూర్తికీ నిధుల కొరత ఉంది. రాబోయే రెండేళ్లలో ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధితో, ప్రజలకు భరోసా ఇవ్వడానికి మంత్రులతో కలిసి ఇక్కడికి వచ్చి సమీక్షించాం. భూసేకరణ, నిర్మాణం, నిర్వహణకు అవసరమైన నిధులు సత్వరమే విడుదల చేస్తాం. 2001లో రూ.6 వేల కోట్లతో ప్రారంభమైన దేవాదుల అంచనాలు రూ.18,500 కోట్లకు పెంచితే తప్ప పూర్తికాదని అధికారులు చెబుతున్నారు. సవరించిన అంచనాలను మంత్రివర్గ సమావేశంలో ఆమోదింపచేసుకోవాలని ఆదేశిస్తున్నా.

## వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ అభినందనలు వెల్లువ

### సన్మానించిన పిఆర్టీయు వైరా మండల ఉపాధ్యాయ సంఘం



వైరా, నేటి శుభోదయ ::: పిఆర్టీయు వైరా మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో నూతన చైర్ పర్సన్ గా ఎన్నికైన డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ సంఘం తరపున అభినందించడం జరిగింది. మున్సిపాలిటీ చైర్మన్ చంద్రకళ మాట్లాడుతూ ఇంతమంది ఉపాధ్యాయులు ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని మీరందరూ విద్యార్థులకు చక్కగా బోధించి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. పిఆర్టీయుఉపాధ్యాయులందరినీ ప్రతి ఒక్కరిని పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల్లో శానిటేషన్, ఇతరత్రా సమస్యలు పిఆర్ టి యు సంఘం మా దృష్టికి తీసుకువచ్చింది, వాటిని కచ్చితంగా పరిష్కరించే విధంగా కృషి చేద్దామని తెలిపారు. మురళీకృష్ణ మాట్లాడుతూ పిఆర్టీయు సంఘ ఉపాధ్యాయులు అందరూ తెలిసినవారే అని, మండలంలో ప్రతి పాఠశాలకు గతంలో లయన్స్ క్లబ్ ద్వారా డిజిటల్ టీవీలు, మౌలికవసతులు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి సత్యనారాయణ , పిఆర్టీయు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, మండల మహిళా బాధ్యులు నాగరాణి, పద్మావతి ,సరస్వతి , లతా మాధురి, సావిత్రి, నీలా, శ్రావణి, ఉమా పార్వతి, సుశీల, రూప, శ్రీదేవి, సుష్మ , మండల సీనియర్ బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి, రాఘవరావు, నాగరాజు, రవికుమార్, సత్యనారాయణ, ప్రభాకర్, యాదగిరి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## కేశంపేట జడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనంపై ఆకస్మిక తనిఖీ

### తాగునీటి సమస్య, రెండు కూరల డిమాండ్ – ఎంపీ నిధులతో పరిష్కారం హామీ



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అన్నం, వెజిటేబుల్ కర్రీ రుచి చూసి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని తెలిపారు. అయితే పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సిబ్బంది వివరించారు. కట్టెల పొగతో వంట చేయడం వల్ల కళ్లు మండుతున్నాయని, గ్యాస్ సిలిండర్లు అందించాలని వంట మాస్టర్లు తమ సమస్యను తెలియజేశారు.విద్యార్థులతో మాట్లాడగా ఒకే కూరతో ఇబ్బంది పడుతున్నామని, ప్రతిరోజూ రెండు కూరలు ఇస్తే మంచిదని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం దృష్ట్యా సమస్యలను వెంటనే పరిష్కరించాలని శివాజీ అధికారులకు సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం పార్లమెంట్ నిధుల ద్వారా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రయత్నిస్తానని డి కే అరుణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాండుగౌడ్, శివగౌడ్, శ్రీకాంత్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొని పాఠశాల పరిస్థితులను పరిశీలించారు.



## రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ముందుగా పతాకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులు పోలీస్ కమిషనర్ కార్యాలయం ఒక్కొక్కరిని ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు రాష్ట్రాస్థాయిలో క్రీడల్లో అద్భుత ప్రదర్శనతో 15 బంగారు పతకాలు, 8 రజిత పతకాలు, 16 కాంస్య పతకం మొత్తం 39 పతకాలను కైవసం చేసుకోవడం అభినందనీయమని పోలీస్ కమిషనర్ అన్నారు. ఇదేస్ఫూర్తితో భవిష్యత్‌లో జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభను కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పతకాలను సాధించేందుకుగా ముమ్మరంగా సాధన చేయాలని, క్రీడల్లో రాణించే వారికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పోలీస్ కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి,అడిషనల్ డీసీపీ విజయబాబు,ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐలు సురేష్, సాంబశివరావు, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## కేశంపేటలో 10వ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



కేశంపేట, నేటి శుభోదయ: రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన నిర్వహించారు. జీహెచ్ఎం ఆధ్వర్యంలో టీం మేనేజర్ సబ్జెక్టుల వారీగా మార్కులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బృందం ప్రతి అంశాన్ని పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాళ్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యావతి, టీం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొని సూచనలు అందించారు. విద్యార్థుల మూల్యాంకనం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



## గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం పరిధిలోని లేమామిడి గ్రామంలో వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ స్తూపం నుంచి బర్కం కృష్ణయ్య ఇంటి వరకు ఉన్న సిసి రోడ్డును ఏఈ హేమంత్ సోమవారం పరిశీలించారు. రోడ్డు ఎత్తుగా ఉండడంతో ఇరువైపుల ఉన్న ఇళ్లలో వర్షాకాలంలో నీరు నిల్వవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా సమస్య కొనసాగుతుండటంతో దిద్దెల రఘుపతి తదితరులు ఎమ్మెల్యే దృష్టికి విషయం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.పరిశీలన అనంతరం సిసి రోడ్డుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేసి, డ్రైనేజ్ సదుపాయాలతో కొత్తగా నిర్మాణం చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరగా ఎమ్మెల్యే సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కిషన్, బి. రమేష్, ఏసోబ్, బైండ్ల శీను తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే స్పందనపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలి

### ప్రపంచ కార్మికులకు దిక్సూచి "కమ్యూనిస్టు ప్రణాళిక" రెడ్ బుక్ డే స్టడీ సర్కిల్ లో పారుపల్లి చంద్రశేఖర్ బాబు, మల్లెంపాటి వీరభద్రరావు




వైరా, నేటి శుభోదయ ::: అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని, ప్రపంచ కార్మికులకు దిక్సూచి "కమ్యూనిస్టు ప్రణాళిక" అని జిల్లా రాజకీయ విద్యా విభాగం సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు, మల్లెంపాటి వీరభద్రరావు అన్నారు. స్థానిక బోడేపూడి భవనంలో "రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పారుపల్లి చంద్రశేఖర్ బాబు, మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్‌లు రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడిన 1948, ఫిబ్రవరి 21 రోజును "రెడ్ బుక్ డే"గా గుర్తు చేసుకుంటామని తెలిపారు. ఈ చిన్న గ్రంథం "ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అంటూ శ్రామిక వర్గానికి ఇచ్చిన పిలుపు పెట్టుబడిదారీ వర్గాన్ని ఉలికిపాటుకు గురిచేసింది అన్నారు. పెట్టుబడిదారి దోపిడి కబంధ హస్తాలలో చిక్కుకున్న ప్రపంచ శ్రామికులకు కమ్యూనిస్టు ప్రణాళిక ఒక దిశ నిర్దేశం చెందిందని అన్నారు. అమెరికా పెట్టుబడిదారులకు, ప్రజా వ్యతిరేక శక్తులకు కొమ్ము కాస్తూ ప్రపంచ దేశాల మధ్య యుద్ధోన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. ప్రపంచ దేశాల మీద తన ఆధిపత్యం కోసం సుంకాలను విధిస్తుందని, తన బెదిరింపులకు లొంగని దేశాల మీద దాడులు చేసి వారిని బంధీలుగా తీసుకొని పోతుందని అన్నారు. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను, ఐక్యరాజ్య సమితిని లెక్క చేయకుండా తన సామ్రాజ్యవాద వైఖరిని అమెరికా ప్రదర్శిస్తున్నదని అన్నారు. మన దేశం మీద అమెరికా సుంకాలతో దాడి చేస్తున్నప్పటికీ విశ్వ గురువుగా చెప్పుకునే భారతదేశ ప్రధాని మోడీ నోరు విప్పకపోవడం, అమెరికా విధానాలను ప్రోత్సహించడం సిగ్గుచేటని విమర్శించారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ, భారత ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని, ప్రాంతాలు, కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టే, వారిని అధికారం నుంచి దించడానికి కమ్యూనిస్టు మేనిఫెస్టో అధ్యయనం ఎంతైనా అవసరం అన్నారు. సోషలిజానికి భవిష్యత్ లేదు అనేవారికి సోషలిజమే ప్రత్యామ్నాయమని చెప్పాల్సిన బాధ్యత కమ్యూనిస్టులు, అభ్యుదయ శక్తుల పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, హరి వేంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రరావు, మల్లెంపాటి ప్రసాదరావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, కామినేని రవి, నారికొండ అమరేందర్, అమరనేని కృష్ణ, చిత్తోజు నాగేశ్వరరావు, గుత్తా వాసు, వడ్లమూడి మధు, ఓర్సు సీతారాములు, దేవుళ్ళ కృష్ణ, మాడపాటి రామారావు, షేక్ అహ్మద్, షేక్ షఫీ, దోసపాటి పుల్లయ్య, పూనాటి సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం ద్వారా మెరుగైన పని తీరు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిపాలనలో ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం ద్వారా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో పరిపాలనలో ఏఐ సాంకేతికత క్లాడ్ ను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, ఎక్సెల్ లో ఏ విధంగా ఉపయోగించవచ్చు అనే అంశంపై జిల్లా అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం వల్ల మన పని మరింత మెరుగ్గా, వేగంగా పూర్తి చేసే అవకాశంఏర్పడిందని,దీనినిప్రతిఒక్క అధికారి వినియోగించుకోవాలని అన్నారు. క్లాడ్ తో నివేదికలు వేగంగా తయారు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. క్లాడ్ అనే ఏఐ ద్వారా ఎక్సెల్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ మెరుగ్గా తయారు చేసుకోవచ్చని తెలిపారు. మనకు ఎటువంటి ప్రెజెంటేషన్ కావాలో చెబితే క్లాడ్ వేగంగా తయారు చేస్తుందని, ఎక్సెల్ లో అవసరమైన ఫార్ములా వినియోగిస్తూ మంచి విశ్లేషణ మన ముందు ఉంచుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి గత 5 సంవత్సరాల వివరాలు అప్ లోడ్ చేస్తే అధికంగా పెండింగ్ ఉన్న రైస్ మిల్లర్ల జాబితా క్షణాల్లో అందిస్తూ మనం ఎక్కడ ఫోకస్ పెట్టాలో త్వరగా చెబుతుందని అన్నారు. 2 నుంచి 3 గంటల పాటు సమయం తీసుకునే పనులు క్లాడ్ వినియోగం ద్వారా నిమిషాల వ్యవధిలో పూర్తి అవుతుందని అన్నారు. ప్రతి శాఖకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతి, సిబ్బంది పని తీరు పర్యవేక్షణలో కూడా క్లాడ్ ను వినియోగించాలని అన్నారు. క్లాడ్ చేసే పని మనం ఎల్లప్పుడూ సూపర్ వైజ్ చేసుకుంటూ వేగంగా పనులు పూర్తి చేయవచ్చని అన్నారు. ఏఐ టూల్స్ వాడుతూ మన కార్యాలయ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఏఐ టూల్స్ ఉపయోగం ద్వారా తక్కువ సమయంలో మరింత మెరుగ్గా పని చేయవచ్చని, దీనిపై జిల్లా అధికారులు అవగాహన పెంచుకొని సిబ్బందికి నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా మన అవసరాలకు తగ్గట్టుగా యాప్ లను కూడా తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఏఐ సాంకేతికత క్లాడ్ ను ప్రతి కార్యాలయంలో వినియోగించాలని, వచ్చే వారం ఏ విధంగా క్లాడ్ ను తమ శాఖలో వాడవచ్చు అనే అంశంపై కనీసం ఇద్దరు జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులకు త్వరితగతిన చేర్చడంలో, శాఖాపరంగా పథకాల అమలు సమర్థవంతంగా జరిగేలా, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఏఐ సాంకేతికత క్లాడ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ.జయంతి






ఏన్కూర్, (నేటి శుభోదయ) ఎమ్మెస్ గోపాలరావు:: సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను సోమవారం ఏన్కూర్ మండల పరిధిలోని మూల పోచారం గ్రామానికి చెందిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తొలుత సంత్ శ్రీ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి భోగ్ బండార్ పూజా కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డిఎస్.నాగేశ్వరరావు పాఠశాల విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ..... సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో పయనిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు జాతిని ఐక్యం చేసి హక్కుల కోసం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సేవాలాల్ మహారాజ్ అన్నారు.లంబాడి/బంజార సమాజానికి ఆధ్యాత్మిక గురువు గా,సంస్కర్తగా గుర్తింపు పొందారన్నారు. బంజార సమాజ ఐక్యత నైతిక విలువలు మరియు సంస్కృతి పరిరక్షణకు ఎంతో కృషి చేశారన్నారు.బాల్యంలోనే ఆయన ఆధ్యాత్మికత పట్ల ఆకర్షితులై తపస్సు , ధ్యానం ద్వారా సమాజ సేవకు అంకితమయ్యారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను అన్యాయాలను తగ్గించేందుకు కృషి చేశారన్నారు. బంజార జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతాలతో పునాదులు వేశారన్నారు.అలాగే భోగ్ బండార్ పూజారి, తెలంగాణ గోర్ బంజార ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి.శోభన్ నాయక్ మాట్లాడుతూ... సంత్ సేవా లాల్ మహరాజ్ కేవలం గిరిజన ఆరాధ్య దైవం మాత్రమే కాదని అందరికీ ఆరాధ్యుడు అన్నాడు. హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతను తెలియజేయడానికి సేవలాల్ మహారాజ్ జన్మించినట్లు చరిత్రకారులు భావిస్తున్నారు అని అన్నారు.సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులను కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.రవి, పాఠశాల ఉపాధ్యాయులు బి. రవి, బి.సింగ్యా,వి.రమేష్, జే. నాగేశ్వరరావు, ఎం. చంద్రరావు,పి.శ్రీనివాస్, ఎ. సుస్మిత, బి.శారద బాయి, టి.హరియా నాయక్, డి.ఉషశ్రీ, టి.సౌందర్య, క పూర్య, మీరు నాయక్, కళ్యాణి, సుగుణ, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి ఫిబ్రవరి-23 నేటి శుభోదయ: ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్ డబీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ఆర్ అండ్ బి శాఖ కింద ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, నాన్ ప్లాన్ నిధులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి, మరమ్మత్తు పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో భాగంగా గోవర్ధన దారి అలంకరణలో నరసింహుడు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23 (నేటి శుభోదయ)యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.. ఆరవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చాడు యాదగిరిశుడు...అలంకార సేవపై ఆలయ తీరు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేసాడు లక్ష్మీ నరసింహుడు... లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు... ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని అలంకార సేవలో సర్వాంగ సుందరంగా అలంకరించారు...వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు...రాత్రి సింహ వాహన సేవపై భక్తులకు దర్శనమివ్వనున్నాడు లక్ష్మీ నరసింహుడు...స్వామి వారి అలంకార సేవలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో భవాని శంకర్,ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి,ఆలయ అధికారులు,భక్తులు పాల్గొని తరించారు...



## అర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి,ఫిబ్రవరి -23 నేటి శుభోదయ: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంతమంది దగ్గర్నుంచి 185,187 సర్వే నెంబర్ లో గల 39 గుంటల అసైన్మెంట్ భూమి కొనుగోలు చేశానని, తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతినగర్ ఐటిఐ కాలనీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వి. పైడయ్య, తమ తండ్రి మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, వారి పేరు మీద ఉన్న పట్టా భూమి కి పట్టా పుస్తకం లేనందున జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం

## సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత



మంథని, ఫిబ్రవరి-23 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ సహేంధర్ రెడ్డి మరియు



కౌన్సిలర్లు మొత్తం పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సబ్బులు నూనెలు దుస్తుల కూలీ డబ్బులు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలు తీసుకుంటూ నష్టపోతున్న ఎన్ ఎం ఆర్ కార్మికులను కాంట్రాక్టు లిస్టులో విలీనం చేయాలని అలాగే ఈ మధ్యకాలంలో తీసుకున్న ఆరుగురు కార్మికులను కూడా కాంటాక్ట్ పద్ధతిలోకి తీసుకురావాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నూతన పాలకవర్గానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ సలహాదారుడు చింతల గోవింద్ గౌరవాధ్యక్షుడు బూడిద గణేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గౌరటటంకల సురేష్ యూనియన్ నాయకులు మల్లేష్ చందు గట్టయ్య జంపయ్య అనిల్ రాజయ్య భాగ్య పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వీరవల్లిలో కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవం



నేరేడ్ మెట్, ఫిబ్రవరి 23:**(నేటి శుభోదయ):** వీరవల్లి గ్రామంలో శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు పల్లె శంకర్ గౌడ్, పెద్ద గౌడు దంతూరి జగదీశ్వర్ గౌడ్,చిన్న గౌడ్ స్వామి గౌడ్ ల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సాగిన ఉత్సవాలు గ్రామాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచేశాయి. గౌడ సమాజానికి ఆరాధ్యదైవంగా భావించబడే కంఠమహేశ్వర స్వామి పండుగను గత మూడు సంవత్సరాలుగా వీరవల్లి గౌడస్తులు ఐక్యంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. స్వామివారు గ్రామ రక్షకుడిగా భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా జెట్టిలు రాజు, సుధాకర్ ల నేతృత్వంలో జలబిందెల కార్యక్రమం, బోనాలు, స్వామివారి కళ్యాణం, హోమగుండాలు వైభవంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభము అనిల్ కుమార్ ,ప్రముఖ వ్యాపారవేత్త శివరాజ్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు గౌడ్,మాజీ సొసైటీ అధ్యక్షులు గడ్డమిది యాదగిరి, ప్రముఖ సంఘసేవకులు సాయి కిరణ్ గౌడ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం స్వామివారి ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది అర్జున్, గడ్డమీది శివ గౌడ్, సురువు శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని సీసీ కెమెరాలు



ఏన్కూర్, (నేటి శుభోదయ):: ఏన్కూర్ మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో గ్రామ ప్రజలు, యువత, అప్పటి ఉపసర్పంచ్ సహకారంతో ఆర్థిక సాయం తో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేశారు . దీంతో గ్రామపంచాయతీ కి అప్పగించారు. గ్రామ



భద్రతను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన సి సి కెమెరాలు గత కొంతకాలంగా పనిచేయడం లేదని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీలో సీసీ కెమెరా లేకపోవడంతో దొంగల భయం ఉండటంతో గ్రామస్తులు భయాందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని సీసీ కెమెరాలు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

# తలకొండపల్లి లో విజయవంతమైన గ్రామసభ

## గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తీర్మానం

## సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్




నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అంటున్న సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ భవనం ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పలు సమస్యలపై యువకులు వివిధ సమస్యలు పాలకవర్గం దృష్టికి తీసుకురావడం జరిగింది. పారిశుద్ధ్యం,వీధిలైట్లప్రధానంగా మిషన్ భగీరథ త్రాగు నీరు గ్రామంలో అక్కడక్కడ రావడం లేదని, అలాగే గ్రామంలో నూతన బస్టాండ్,ప్రయాణికులకు మరుగుదొడ్లు నిర్మించాలని,గ్రామంలోని ప్రధాన వ్యాపారస్తుల షాపుల దగ్గర రహదారిపై వాహనాలు నిలపరాదని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అరులైన వారందరికీ అందే విధంగా చూడాలని గ్రామ సభలో తెలిపిన యువకులు. సర్పంచ్ శేఖర్ యాదవ్ సమస్యలపై స్పందిస్తూ గ్రామపంచాయతీ దృష్టికి వచ్చిన సమస్యలన్నిటికీ త్వరలోనే పరిష్కారం చేసి గ్రామ అభివృద్ధి చేయడం జరుగుతుందని, ప్రతి వార్డులో పాలకవర్గం సభ్యులందరూ పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సలహాలు సూచనలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్, కార్యదర్శి, వార్డు సభ్యులు, తుమ్మ నరసింహ,కుమార్,రవి గౌడ్,వెంకటేష్ యాదవ్, లక్ష్మి కాంత్, పద్మ అనిల్,నీలకంఠం పాండు, పోతుగంటి కృష్ణ,పెరుమాళ్ళ రాములు నరసింహ,శ్రీశైలం యాదవ్,పోతుగంటి గణేష్,వెంకటాచారి మల్లేష్. విట్టల్ ఆంజనేయులు, లింగం యాదవ్,రాములు శంకరయ్య, తలకొండపల్లి మండల వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప మరణానికి కారణమైన వారిపై హత్య నేరం కేసు పెట్టాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య.

## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

## పెత్తందారులకు కొమ్ము కాసిన సిఐ,ఎస్ఐ పోలీసులను విధుల నుండి తప్పించాలి



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 23: నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో దళిత, రజక కుటుంబాలను అడ్డుకోవడంతోపాటు పసి పాపను తొక్కి చంపిన పెత్తందారులను హత్య నేరం కింద వెంటనే అరెస్టు చేయాలని , బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, పెత్తందారులకు కొమ్ము కాసిన ఎస్ఐ, సీఐ ఇతర పోలీసులను తక్షణమే విధుల నుండి తొలగించి డిపార్ట్మెంటల్ చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. జాతరలో దర్శనం టికెట్ కు రసీదు ఇవ్వాలని అడిగినందుకు పెత్తందారులు దాడి చేసి కొట్టడమే కాకుండా పసిపాపను కాలితో తొక్కి చంపిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి వారిపై హత్య నేరం కేసు నమోదు చేయాలని బాధితులు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదును పక్కనపెట్టి పెత్తందారులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాధితులపై రివర్స్ కేసు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటమే అవుతుంది చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులు పెత్తందారులకు కొమ్ము కాయడం ఆందోళన కరం. పోలీసులందరినీ విధుల నుండి తక్షణమే తప్పించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ఈ ఘటనపై ప్రజా ప్రతినిధులు ఆ ప్రాంత ఎంపీ మల్లురవి ఇప్పటివరకు నోరు చెప్పకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది అధికార పార్టీ నాయకుల అండదండలు చూసుకొని గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ఘటనలకు పెత్తందారులు పాల్పడుతున్నారు బాధితులతో ఎవరూ మాట్లాడొద్దని బెదిరించడం, బాధితులకు శాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇంటిని నిలుపుదల చేయడం వంటి చర్యలు ఆందోళన కలిగిస్తున్నవి తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని బాధితులకు అండగా ప్రభుత్వం నిలబడాలని కోరుతున్నాము.

# ఐటీ పార్క్ భూసేకరణలో రైతుకు అన్యాయం!

## ఐదు ఎకరాల భూమికి బదులు ఒక ఎకరానికే నష్టపరిహారం?

## న్యాయం చేయాలని కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితుడు




మంచిర్యాల ఫిబ్రవరి 23, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామంలో ఐటీ పార్క్ ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ రైతు మాడుగుల నర్సయ్య సోమవారం జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. తన కుటుంబానికి చెందిన ఐదు ఎకరాలకు పైగా భూమి ఉండగా, కేవలం ఒక ఎకరానికే నష్టపరిహారం చెల్లించారని వాపోయారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, వేంపల్లి గ్రామ రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 159/37లో తమ కుటుంబం దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూమి మొత్తం ఐదు ఎకరాలు రెండు గుంటలు ఉందన్నారు. అయితే పాస్‌బుక్‌లో నమోదైన ఒక ఎకరం ఒక గుంటను మాత్రమే పరిగణనలోకి తీసుకుని మిగిలిన భూమికి నష్టపరిహారం నిరాకరించారని ఆరోపించారు. భూసేకరణ నోటిఫికేషన్ తమకు వ్యక్తిగతంగా అందలేదని, గ్రామ స్థాయిలో కూడా సరైన సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు. కేవలం పత్రిక ప్రకటనతోనే ప్రక్రియ పూర్తి చేయడంతో అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కోల్పోయామని తెలిపారు. ప్రాథమిక విచారణ నివేదికలో వాస్తవ స్వాధీనం పక్కనపెట్టి యాంత్రికంగా ఒక ఎకరం మాత్రమే చూపించారని, ఇదే పరిస్థితిలో ఉన్న ఇతర రైతులకు మాత్రం మోకా ఆధారంగా పూర్తి నష్టపరిహారం చెల్లించారని ఆరోపించారు. తన విషయంలో వివక్ష చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'కాన్సెంట్ అవార్డు' పేరిట భూసేకరణ జరిగిందని చెబుతున్నప్పటికీ, తన నుంచి స్వచ్ఛంద సమ్మతి తీసుకోలేదని, ఒత్తిడితో సంతకాలు సేకరించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిగిలిన భూమికి కూడా మోకా ప్రకారం పూర్తి నష్టపరిహారం చెల్లించాలని లేదా నిరాకరణకు గల కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా స్థాయిలో స్వతంత్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని రైతు విజ్ఞప్తి చేశారు.

# రైతు భరోసా ఏదీ?

# అన్నదాతల ఉసురు పోసుకుంటున్న సర్కార్

## రుణమాఫీ పేరుతో 'సాంకేతిక' నాటకాలు

## తక్షణమే బకాయిలు చెల్లించాలి

## ఎరువుల కొరత సృష్టిస్తే సహించేది లేదు

## జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన

## బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా రైతాంగం అష్టకష్టాలు పడుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదా? అని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రశ్నించారు. అన్నదాతల కన్నీళ్లు చూస్తూ యంత్రాంగం నిద్రపోతోందా? అని ఆయన మండిపడ్డారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీనారాయణ పిలుపు మేరకు సోమవారం కిసాన్ మోర్చా నాయకులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. "ఎకరాకు రూ.15 వేల చొప్పున ఇవ్వాల్సిన రైతు భరోసా ఏమైంది? వెంటనే అన్నదాతల ఖాతాల్లో ఆ డబ్బులు ఎందుకు జమ చేయడం లేదు?" అని నిలదీశారు. సర్వర్లు, సాంకేతిక లోపాల పేర్లతో రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బూటకపు సాకులు పక్కనపెట్టి, అర్హులైన రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల ఆగ్రహ జ్వాలలకు ప్రభుత్వం భస్మం కాకతప్పదని హెచ్చరించారు. యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తుంటే పాలకులకు కనిపించడం



లేదా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ధాన్యం బోనస్ బకాయిలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని తేల్చి చెప్పారు. రాబోయే యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నాగార్జున సాగర్ ఆయకట్టు కింద పండిన పంటలు ఎండిపోకుండా, చివరి దశ వరకు నిరంతరాయంగా సాగునీరు అందించాలని కోరారు. అలాగే, పత్తి కొనుగోలు గడువును పెంచి మద్దతు ధరతో రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ , బీజేపీ నాయకులు మదడపు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దతుండ్ల గ్రామ పంచాయతీ గ్రామ సభ

## సర్పంచ్ బండారి నర్సింగం



మంథని, ఫిబ్రవరి -23 నేటి శుభోదయ: మంథని నియోజక వర్గం మలహర్రావ్ మండలంలోని పెద్దతుండ్ల గ్రామ పంచాయతీ లో సర్పంచ్ బండారి నర్సింగశీ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామం లో సమస్యలు అదేవిదంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్, ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్ ,రాజమౌళి, సమ్మక్కకేశవచారి, శ్రీవాణి, సంధ్యారాణి, గ్రామ ప్రజలు,అంగన్వాడీ టీచర్స్, మహిళా సంఘం సీఏ లుతదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో బ్యాగులు పంపిణీ



నేటి, శుభోదయ ::: వైరా లోని 20వ వార్డులో ప్రాథమిక పాఠశాలలో 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. వీల్ చైర్ ను అందించారు. అనంతరం 20వ వార్డులో పాఠశాల నందు డాక్టర్ కాపా మురళీకృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఉంద్రు శ్యాంబాబు ,భీక్యా పండు ,లక్ష్మి భాయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

## బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం

## రజక సంఘం నాయకులు పాపోల్ల రాజు



గజ్వేల్ నియోజకవర్గం 23 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజకులపై జరిగిన దాడిని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్కుక్ మండల రజక సంఘం సీనియర్ నాయకులు పాపోల్ల రాజు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో రజక కుటుంబాన్ని గుడిలోకి రావద్దంటూ దాడి చేసిన ఘటనలో పసికందును చంపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి డెబ్బై తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి భారతదేశంలో కులవ్యక్షత కొనసాగుతోంది ఇప్పటికీ కులం దురాహంకారంతోటే రెండు నెలల పసికందును కాలితో చంపిన రెడ్డిలను అరెస్టు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డిల ప్రభుత్వమని స్పష్టం అవుతుందని అన్నారు. గుడిలోకి రానివ్వకుండా అడ్డుకొని దాడి చేసిన వారి పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే పోలీసు యంత్రాంగం రెడ్డిల పక్షాన నిలబడి కంప్లైంట్ తీసుకోవడానికి నిరాకరించి అత్యా నేరం మోపకుండా చనిపోయిన తర్వాత కూడా అటెంప్ట్ మర్డర్ అని ఎఫ్ఆర్ లో నమోదు చేయడం పోలీసుల నిర్లక్ష్యం ధోరణి కనబడుతుంది అన్నారు. ప్రభుత్వం స్పందించి ఈ ఘటనకు కారణమైన ప్రతి ఒక్కరిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న దోమల బెడద


## తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి




గజ్వేల్, 23 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో గత కొన్ని రోజులుగా దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దోమల దాడితో నిద్రలేక అవస్థలు పడుతున్నామని, పగటిపూట కూడా దోమల వల్ల కనీసం ఇంట్లో కూర్చోలేని పరిస్థితి నెలకొందని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలువురు చిన్నపిల్లలు విష జ్వరాల బారిన పడుతున్నారని, డ్రైనేజీ కాల్వల్లో నీరు నిలిచిపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వల్ల దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయని, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కమిషనర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కేసీ కెనాల్ కు సాగునీరు విడుదల చేయంచిన

## - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల, జూపాడు బంగ్లా మండలాల కేసీ కెనాల్ ఆయకట్టు రైతుల విన్నపం మేరకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి జిల్లా కలెక్టర్ ద్వారా సోమవారం సాగునీరు విడుదల చేయించారు. ముచ్చుమర్రిలో గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా శుక్రవారం కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ రెండు తడులు నీరు పెడితే పంట చేతికి వస్తుందని, నీరు పెట్టకపోతే పంట రాక ఎండిపోయి తీవ్రంగా నష్టపోతామని విన్నపం చేశారు. వెంటనే రైతుల సమస్య ను నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి దృష్టికీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు. దీంతో జిల్లా కలెక్టర్ కేసీ కెనాల్ అధికారుల ద్వారా రైతుల పంటల



వివరాలు సేకరించి రైతుల సమస్య అర్థం చేసుకున్న జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోమవారం మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి ఒక పంపు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా ఒక పంపు నుంచి కేసి కెనాల్ కు సాగునీరు విడుదల చేశారు. నీళ్లు లేక కేసీ కెనాల్ ఆయకట్టు ఎండిపోతుందన్న విషయం తెలుసుకొని సకాలంలో స్పందించి నీటిని విడుదల చేయించిన నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరికి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి లకు పగిడ్యాల, జూపాడుబంగ్లా మండలం కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు అక్రమ అరెస్టు నిరసన

### రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుకొండ మహిపాల్ రెడ్డి.



శేర్లింగంపల్లి,ఫిబ్రవరి 23(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలు,ఎంపీలపై దాడులు,బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు అక్రమ అరెస్టులను తీవ్రంగా నిరసిస్తూ,శేరిలింగంపల్లి అసెంబ్లీ,చందానగర్ గాంధీ విగ్రహం నుండి జీహెచ్ఎంసీ మియాపూర్ సర్కిల్ కార్యాలయ అంబేద్కర్ విగ్రహం వరకు,భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుకొండ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేసి, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన మౌన ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుకొండ మహిపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,టిఎసి మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులు,పోలీసుల నిర్బంధాలు కాషాయ ప్రభంజనాన్ని ఆపలేవు అధికార



అహంకారానికి,ప్రభుత్వ బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ భయపడే ప్రసక్తే లేదు,తెలంగాణ సమాజం కోసం, ప్రజల హక్కుల కోసం బిజెపి నాయకులు,కార్యకర్తలు చేస్తున్న అలుపెరగని పోరాటం ఇది,ధర్మం గెలిచే వరకు ఈ పోరు ఆగదు! కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అక్రమ అరెస్టులను ఆపాలి,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద స్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుట్టి,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాచమళ్ళ నాగేశ్వర్ గౌడ్,బీజేపీ జిల్లా కార్యదర్శి మాణిక్ రావు,శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి,చందానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,మాదాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,బీజేపీ జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజేందర్,బీజేవైఎం నాయకులు రాజు శెట్టి,విష్ణు, బీజేపీ మహిళా నాయకురాలు పద్మ, ల్పార్వతీ,శోభా,బీజేపీ నాయకులు వనమా శ్రీనివాస్,అమరేందర్, రత్నకుమార్,రాములు, ప్రశాంత్ చారి,రాజు,బీజేవైఎం నాయకులు రాము యాదవ్,లోకేష్,విజయ్,స్వామి ఇతరులు పాల్గొన్నారు.


## ఘనంగా శామీర్‌పేట శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

### స్వామివారికి భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ

### ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ



శామీర్‌పేట, ఫిబ్రవరి 23 :(**నేటి శుభోదయ**): శామీర్‌పేట శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, జాతర కార్యక్రమం పెద్ద గొల్ల యాదవ సంఘం, ఆలయ చైర్మన్ చీర్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, అగ్నిగుండాలు, బోనాలు, ఒడి బియ్యం సమర్పణ జరిపారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామివారి కల్యాణోత్సవం కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒగ్గు కథ మరియు ఎల్లమ్మ, గాలి పోచమ్మ, శ్రీ సౌడమ్మ, మంద పోచమ్మ, కొండ పోచమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవంలో పెద్దగొల్ల బత్తుల సత్తయ్య, బండారి మామిండ్ల రాజు,ఆలయ చైర్మన్ చీర్ల శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి చీర్ల దర్శన్ యాదవ్, మ్యాకల రాజు యాదవ్ శ్రీరామల శ్రీశైలం యాదవ్, వట్టెల కుమార్ యాదవ్, వట్టిపల్లి ఐలి యాదవ్, చీర్ల రమేష్ యాదవ్, క్యాతం పెంటేష్ యాదవ్, బత్తుల మహేష్ యాదవ్, మామిండ్ల శ్రీశైలం యాదవ్, మ్యాకల రమేష్ యాదవ్, నర్ల స్వామి యాదవ్, నర్ల మహేష్ యాదవ్, శ్రీరాముల భాస్కర్ యాదవ్, పెంజర్ల కుమార్ యాదవ్, కమిటీ సభ్యులు, యాదవ సంఘం కులస్తులు, భక్తులు పాల్గొన్నారు.




**ఘనంగా అన్నదాన కార్యక్రమం :**

బత్తుల కిషోర్ యాదవ్, చీర్ల బాలరాజ్ యాదవ్, చీర్ల ప్రకాష్ యాదవ్, చీర్ల శ్రీనివాస్ యాదవ్, చీర్ల కుమార్ యాదవ్, చీర్ల సత్యనారాయణ యాదవ్, చీర్ల వెంకటేష్ యాదవ్, చీర్ల రమేష్ యాదవ్, చీర్ల మహేందర్ యాదవ్ ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ప్రజ్ఞాపూర్ లో వైభవంగా శ్రీ త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

### మూడు రోజుల పాటు జరగనున్న వేడుకలు

### భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకుల పిలుపు



గజ్వేల్, 23 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ నల్ల పోచమ్మ త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాటు జయరాములు, ఆలయ అధ్యక్షులు కదుల ఎల్లేశం తెలిపారు. ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు రంగరంగ వైభవంగా జరగనున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేదీ: 24 ఫిబ్రవరి 2026 (మంగళవారం) – ఉదయం 8 గంటల నుండి గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, రక్షాబంధనం, మండప స్థాపన, కలశ స్థాపన, అమ్మవారి మూల విగ్రహాలకు విశేష పంచామృత అభిషేకము, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవత హవనం, శివపార్వతుల కళ్యాణం, గణపతి సహిత స్థాపిత దేవామూర్తుల పూజ, శ్రీ సూక్త, దుర్గా సూక్త సహిత అమ్మవారి మూలమంత్ర హవనం, గోపూజ, బలి ప్రధానం, పూర్ణాహుతి, కలశోద్వాసన మరియు ఆశీర్వచనం జరుగును. తేదీ: 25 ఫిబ్రవరి 2026 (బుధవారం): రోజు శ్రీ పోచమ్మ అమ్మవారికి బోనాల సమర్పణ. తేదీ: 26 ఫిబ్రవరి 2026 (గురువారం) రోజు శ్రీ మహంకాళమ్మ, శ్రీ పెద్దమ్మ, శ్రీ నల్ల పోచమ్మ అమ్మవార్లకు బోనాల సమర్పణ జరుగుతాయన్నారు. ఉత్సవాలు జరిగే అన్ని రోజులలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగును. కన్నుల పండువగా జరగనున్న ఈ మహాకార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అలాగే, ఈ దైవ కార్యానికి తను, మన, ధన, వస్తు రూపేణా సహకరించి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ఏళ్ల వెంకటేశం, బెదరమైన కుమార్, కోశాధికారి గుర్రాల నరేష్, కార్యవర్గ సభ్యులు కదుల రమేష్, కాట్ కుమార్, బోన్ల కృష్ణ, బెదరమైన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీపాల మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం

### శాసనసభలో ప్రటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### నివేదిక రాగానే బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ముఖ్యమంత్రి



అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో కల్తీపాల వినియోగంతో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ ఘటనపై శాసన సభలో మాట్లాడిన సీఎం బాధిత కుటుంబాలకు పరిహారాన్ని ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



**కల్తీపాల ఘటన చాలా బాధాకరం**

శాసన సభలో రాజమహేంద్రవరం ఘటనపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 'రాజమహేంద్రవరం ఘటనలోని బాధితులు వాంతులు, కడుపునొప్పి, డయాలసిస్ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్లీనికల్ పరీక్షల్లో రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. కోరుకొండ మండలం, నరసాపురం గ్రామంలో వరలక్ష్మీ మిల్క్ డెయిరీ 106 కుటుంబాలకు రోజూ పాల సరఫరా చేస్తోంది. ఈ డెయిరీ నుంచి వచ్చిన పాలను తాగి అనారోగ్యం పాలయ్యారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇద్దరు వెంటిలేటర్‌పై ఉన్నారు. మరో 8 మంది చికిత్స పొందుతున్నారు. మృతుల్లో ముగ్గురు 70 ఏళ్లకు పైబడిన వారు, ఒకరు 58 ఏళ్ల వయసు వారు ఉన్నారు. బాధితుల నుంచి నమూనాలను తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం ల్యాబ్స్‌కు పరీక్షల కోసం పంపించాం. డెయిరీ నిర్వాహకుడు అద్దాల గణేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. కాసులకు కక్కుర్తి పడి ఈ కల్తీ వ్యవహారానికి పాల్పడితే సీరియస్‌గా తీసుకుంటాం. విచారణ అనంతరం దోషులపై చర్యలు తీసకుంటాం. రాష్ట్రంలో ఎవరైనా కల్తీకి పాల్పడినా, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా ప్రభుత్వం ఉదాసీనంగా ఉండదు. అత్యంత కఠినంగా వ్యవహరిస్తాం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**అసెంబ్లీలోని ఛాంబర్‌లో సమీక్ష**

రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో పాల వినియోగంతో స్థానికులు అస్వస్థతకు గురవడం, పలువురు మరణించారన్న ఘటన తెలియగానే ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షించి ఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యసాయంపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని, మిగిలిన వారందరి నుంచి కూడా నమూనాలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజమహేంద్రవరం వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై మరోసారి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, అధికారులతో మధ్యాహ్నం సీఎం చంద్రబాబు సమీక్షించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

# 287వ జయంతిని ఘనంగా నిర్వహించారు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 23 నేటి శుభోదయ: తెలంగాణ విశ్వవిద్యాలయంలో సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన రామ్ రెడ్డి భూక్య(ఐపీఎస్) సేవాలాల్ మహారాజ్ గురించి ఉద్దేశించి మాట్లాడుతూ..డ్రగ్స్ నిర్మూలించాలి,డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలని,డ్రగ్స్ పై యువతకు అవగాహన కల్పించారు.అదే సందర్భంలో,టీయూ వీసీ ప్రొఫెసర్ టి.యాదగిరి మాట్లాడుతూ.. సేవాలాల్ చూపించిన అడుగుజాడల్లో అందరూ నడవాలని,విద్యార్థుల్లో కూడా ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.ప్రొఫెసర్ యం.యాదగిరి మాట్లాడుతూ.. టీయూ రిజిస్టర్ సేవాలాల్ యొక్క గొప్పతనాన్ని





ప్రపంచానికి అందరూ చాటాలని,ఆయన స్ఫూర్తితో విద్యార్థులందరూ మరింత ఉన్నంత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.సేవాలాల్ మహారాజ్ జయంతిని విశ్వవిద్యాలయంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది,బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఎంతో చైతన్యం పరిచిన చైతన్యవంతుడు గా చెప్పుకోవచ్చు అని తెలియజేయవచ్చు. విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాంబాబు మాట్లాడుతూ.. బంజారా సమాజానికి ఆదర్శమూర్తిగా సేవాలాల్ మహారాజ్ నిలిచారు ఆయన మార్గంలో మీరందరూ నడవాలని సూచించారు.పద్మశ్రీ సోమ్లాల్ నాయక్ బంజార మాట్లాడుతూ.. ప్రముఖ కవి బంజారా సమాజానికి భగవద్గీత తెలియాలనే ఉద్దేశంతో తెలుగు భాషలో బంజారా పలుకుబడిలో రాయడం జరిగింది. బంజారా ప్రజలకు ఇతిహాసాలు,పురాణాలు తెలుసుకోవాలని తెలిపారు.అలాగే (ఏక్ జాత్!! ఏక్ వాత్!! ఏక్ సాత్!! ) మాటలు తనే చెప్పానని అందరికి తెలియజేశారు.బంజారా ప్రవచనకర్త,సింగర్ డాక్టర్ ఎస్పి నాయక్ సేవాలాల్ మహారాజ్ పాటలు పాడారు.అలాగే బంజారా సమాజానికి ఉద్దేశించి మాట్లాడుతూ.. బంజారా జాతికి చైతన్య పరచడానికి అందరూ ముందుకు రావాలని తెలియజేశారు. బంజారా విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని కొనియాడారు. శివరాం మహారాజ్ ఆధ్వర్యంలో బోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ/ఎస్టి సెల్ డైరెక్టర్ డాక్టర్ జి.వాని అలాగే ఈ కార్యక్రమంలో ఎస్సీ/ఎస్టీ సెల్,బంజారా ఉద్యోగుల,బంజారా విద్యార్థులు పాల్గొన్నారు. బంజారా ఉద్యోగులు డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ శాంతాబాయి,డాక్టర్ నాగరాజు నాయక్,మహావీర్ నాయక్, ప్రవీణ్ నాయక్,డాక్టర్ భీకోజి నాయక్,డాక్టర్ రవీందర్ నాయక్,బబ్లు నాయక్, జాదవ్ నరేష్,బంజారా టీచింగ్ అండ్ టీచింగ్ స్టాఫ్స్, ఫ్యాకల్టీస్,బంజారా విద్యార్థులు,ఏబీవీపీ ప్రెసిడెంట్ జాదవ్ పృథ్వీరాజ్,యువ కవి,రచయిత జటావత్ రాజు నాయక్,శివ నాయక్, రాము రాథోడ్,సంజయ్ నాయక్,కృష్ణ నాయక్,శివరాం నాయక్,జీలు నాయక్,నరేందర్ నాయక్, దేవేందర్ నాయక్,బంజారా విద్యార్థులు అందరూ కలిసికట్టుగా కలిసిమెలిసి ఘనంగా సేవాలాల్ జయంతిని విశ్వవిద్యాలయంలో జరుపుకున్నారు.

## ప్రొఫెసర్ డాక్టర్ వెంకటరమణ అక్రమ బదిలీపై వైస్ ఛాన్సలర్ ను కలిసిన తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు,విద్యార్థి సంఘ నాయకులు

### పశువైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి సానుకూల స్పందన



రాజేంద్రనగర్,ఫిబ్రవరి23(నేటి శుభోదయ):ప్రొఫెసర్ వెంకటరమణ పశు పరిశోధన స్థానం (ఎల్ ఆర్ ఎస్) మామునూరు.విభాగ అధిపతిగా పనిచేస్తున్న ఇతన్ని ఏ కారణం లేకుండా తప్పుడు ఆరోపణ చేత వి ఏ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ లేకుండానే బదిలీ చేయడం జరిగింది.ఆచార్యుడిగా ఉన్నత పదవిలో ఉన్న ప్రొఫెసర్ కి కేవలము కుల వివక్షత చూపడానికే యూనివర్సిటీ తీసుకున్న నిర్ణయమని భావించి,తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పిఎస్ ప్రెసిడెంట్,రమణ,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్,సంఘ నాయకులు,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,హార్టికల్చర్,వెటర్నరీ ప్రొఫెసర్లు,విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్.ఆర్ యస్.ప్రసన్నకుమార్ అలాగే ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ కాలర్ ప్రెసిడెంట్ చిరూకూరి రాజు ఇతర రాష్ట్ర నాయకులు కలిసి తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతిని కలిసి సమాచారము అంతయు సేకరిస్తూ,వివరిస్తూ అతను 26 సంవత్సరాలుగా సర్వీస్ లో ఉన్న ఇతను 20 సంవత్సరాలు రిమోట్ ఏరియాలో పనిచేసే మరల పనిష్మెంట్ ఇవ్వడం లాగానే కోరుట్లకి బదిలీ చేయడం ఇది ఒక కుల వివక్షత లాగానే భావించిన నాయకులు,ఈ అన్యాయానికి ఉద్యోగ సంఘాలు ఆవేదనను వ్యక్తం చేస్తూ మరల అక్కడే కొనసాగించాలని లేదా హైదరాబాద్ కి ట్రాన్స్ఫర్ చేయాలని,ఆచార్యుడికి తగు న్యాయం చేయాలని విన్నవించారు.ఈ విషయంపై ఉపకులపతి స్పందించి,నిర్ణయాన్ని పునః పరిశీలిస్తామనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో రిజిస్టర్,యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచుల కు శిక్షణ కార్యక్రమం





ఏన్కూర్, (నేటి శుభోదయ):: ఖమ్మం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు సోమవారం నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచ్ ల కు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఖమ్మంలో సర్పంచ్లకు శిక్షణ కార్యక్రమం లో గ్రామ పరిపాలన అవగాహన పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఏన్కూర్ మండల పంచాయతీ అధికారి జివిఎస్ నారాయణ నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి మధిర మండల పంచాయతీ అధికారి శ్రీదేవి, చలపతిరావు, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 23 నేటి శుభోదయ : నిజామాబాద్ ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య గత నెల 23వ తేదీ విధి నిర్వహణలో గంజాయి స్మగ్లర్లను పట్టుకునే క్రమంలో గంజాయి స్మగ్లర్లు కారుతో ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడి తొమ్మిది రోజులు మృత్యువుతో పోరాడి 31 జనవరి రోజున న పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో మరణించడం జరిగింది.ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు సమాజ శ్రేయస్సు కొరకు విధి నిర్వహణలో కుమారి గాజుల సౌమ్యలి చూపిన తెగువ,నిబద్ధత స్ఫూర్తిదాయకమని కొనియాడుతూ స్వయంగా అంత్యక్రియలకు హాజరై ప్రభుత్వం తరపున అంత్యక్రియలను అధికార లాంచనాలతో జరిపించడం జరిగింది.సౌమ్య కుటుంబానికి రూ.కోటి ఎక్స్ గ్రేషియా ఇస్తామని,సౌమ్య తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు.అందులో భాగంగా 06.02.2026 నాడు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చేతులమీదుగా కుమారి సౌమ్య కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెక్కును ఇవ్వడం జరిగింది.అదే విధంగా సోమవారం సౌమ్య తమ్ముడు గాజుల శ్రవణ్ కు ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామక పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా అందించడం జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంఘటన జరిగిన నెల రోజుల లోపే సౌమ్య కుటుంబానికి కోటి రూపాయలు,సౌమ్య తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని తెలిపారు.సౌమ్య మరణానికి కారణం అయినా దుండగులను కఠినముగా శిక్షిస్తామని సౌమ్య కుటుంబానికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి,నోడల్ డిపిఈవో మల్లారెడ్డి,సిఐ స్వప్న,ఎస్సై మల్లేష్,కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్ యూనియన్ అధ్యక్షుడు రవి,కార్యదర్శి చంద్ర మోహన్ లు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 23: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో కొత్తగా వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఈరోజు అనగా సోమవారం ముగ్గు పోయడం జరిగింది . ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఇల్లు ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంద యాదమ్మ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాలశేఖర్ రెడ్డి పట్నం శివశంకర్ కొట్టముల రాజు గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టలయాదగిరి ఇక్క మహేందర్ గట్టు జంగయ్య గ్రామ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యుడు శంకర్ కు పరామర్శ



మంథని, ఫిబ్రవరి -23 నేటి శుభోదయ: మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యుడు కాసర్ల శంకర్ ఇటీవల రోడ్ ప్రమాదం లో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, మంథని మండల కన్వీనర్ మహావాది సతీష్ కుమార్,సహాయ కార్యదర్శి కిషన్ యాదవ్, ఎగోలాపు సంతోష్ గౌడ్,మాదశి శ్రావణ్ కుమార్, వేణు, రవీందర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మావోయిస్టు స్మారక స్తూపాల కూల్చివేత



హైదరాబాద్ , నేటి శుభోదయ ::: ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ షాలిన్, సెక్టర్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్( ఆపరేషన్ ) రాజేష్ పాండే, 217 కమాండెంట్ విజయ




శంకర్,212 బి యన్ బెటాలియన్ కృష్ణారం ఆధ్వర్యంలో డోక్ పాడ్ (కరిగుండం ) గ్రామంలోని 3 స్మారక స్థూపాలను కూల్చి వేశారు. ఈ గ్రామానికి చెందిన అమరవీరులైన సీనియర్ మావోయిస్టు కార్యకర్తలు అయిన సన్న, గంగా నగేష్,జోగా,బుద్ర, మంగడు అనే కార్యకర్తల పేరిట స్తుపాలు నిర్మించారు. స్థానిక ప్రజల మద్దతుతో సిఆర్పిఎఫ్ బృందాలు స్తుపాలను కూల్చివేశాయి. స్థూపాలను కూల్చివేసేటప్పుడు స్థానిక ప్రజల నుండి ఎటువంటి నిరసన రాలేదని అధికారులు తెలిపారు.

## నేటి నుంచి గుండ్ల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల వైభవం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని బైర్ఖాన్ పల్లిలో శ్రీ గుంటుక లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో ఫిబ్రవరి 24-02-2026 నుంచి మార్చి 01-03-2026 వరకు చైత్ర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. 24న అభిషేకం, కల్యాణోత్సవంతో ప్రారంభమయ్యే ఉత్సవాల్లో 25 నుంచి 28 వరకు నిత్యపూజలు, వాహనసేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహిస్తారు. 27న ప్రత్యేక పూజలు, 28న ఊరేగింపు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. చివరి రోజు 01-03-2026న మహాపూర్ణాహుతి, గంగాపూజతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా కేశంపేట పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. స్వామివారి దర్శనం చేసుకొని ఆశీస్సులు పొందాలని, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ భక్తులను ఆహ్వానించింది.

## పంట నమోదు పకడ్బందీగా నిర్వహించండి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు**

**వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 23 : పంట నమోదు,ఫార్మర్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా నిర్వహించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదేశించారు.నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయ శాఖ ఆదేశానుసారం వ్యవసాయ విస్తరణ అధికారులు వాలంటీర్ ల సహాయంతో గ్రామాల్లోకి వెళ్లి పంటల నమోదు చేయాలని కోరారు. అదేవిధంగా రైతు నమోదు ( ఫార్మర్ రిజిస్ట్రేషన్) వేగవంతం చేయాలని తెలిపారు.ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ తో రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కోరారు.అలాగే యూరియా కొరత లేకుండా జాగ్రతలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ అదనపు సంచాలకులు రమాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనపై రాష్ట్రప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి

**పసి బిడ్డను హత్యచేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి:కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ డిమాండ్.**



రాజేంద్రనగర్,ఫిబ్రవరి23(నేటి శుభోదయ):నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబానికి చెందిన చిన్నారి మృతికి బాధ్యులపై హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ డిమాండ్ చేశారు.సోమవారం కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..అధికార అండతో అరాచకాలకు పాల్పడుతూ దైవ దర్శనానికి వచ్చిన అమాయక కుటుంబంపై దాడి చేయడంతో పాటు పాప మరణానికి కారకులైన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కుమ్మెరలో మానవత్వం మంట కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం రజకకులంలో పుట్టిన కారణంగానే చంద్రకళ కుటుంబాన్ని దైవదర్శనం చేయకుండా అడ్డుకోవడం అమానుషమన్నారు. గ్రామ సర్పంచి అహంకారంతో దుర్భాషలాడుతూ ఇంటిల్లిపాదిని అవమానించారని,పసిపిల్లను వదిలివేయమన్నా వినకుండా క్రూరంగా ప్రవర్తించారని ఆరోపించారు.బాధితులు ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోకుండా బాధితులపైనే కేసు నమోదు చేయడం దుర్మార్గమని అన్నారు.చిన్నారి మృతికి సంబంధించి బాధితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.పోలీసులు కేసులో కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ,రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆరా తీసి న్యాయం చేయాలని కోరారు.హోంశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల రాష్ట్రంలో పోలీసుల వైఖరి ఆందోళన కలిగిస్తోందని,సూర్యాపేట జిల్లా చిలుకూరులో జరిగిన దళిత యువకుడు కర్ల రాజేశ్ లాకప్ డెత్ ఘటనపై చర్యలు లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణలో ఎస్సీ,బీసీ కులాలకు దైవదర్శనం నిషేధమా అంటూ ప్రశ్నించారు.ఒక సాధారణ సర్పంచికి ఇంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని,అతని వెనుక ఎవరున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి బాధిత కుటుంబానికి రూ. 1కోటి ఎక్స్గ్రేషియా ప్రకటించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు.**

- **జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు.**
- **రెట్టింపు కార్డులు ఇస్తామని ఉన్నవాటిలో కోతలు జీవో 252ని సవరించాలి.**
- **ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలి.**
- **ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే వరకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ నియామక ప్రక్రియను నిలిపి వేయాలి.**
- **తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమాలను ఉధృతం చేస్తాం.**
- **జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, డీపీఆర్వో బాలేశ్వరి కి వినతి అందజేత.**
- **టిడబ్ల్యూజెఎఫ్ రంగా రెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నా.**



జిల్లా నలుమూలల నుంచి భారి సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఫిబ్రవరి 23: రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు, జిల్లా వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట, డెస్క్ జర్నలిస్ట్ లకు , వర్కింగ్ జర్నలిస్టుల అందరికి ప్రభుత్వ గుర్తింపు కార్డును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు హాజరైయారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రెట్టింపు అక్రిడిటేషన్ కార్డులు ఇస్తామని చెప్పి నేడు ఉన్నవాటిలో ఎందుకు కోతలు విధిస్తుదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్టులను ఉద్ధరిస్తున్నామని




చెప్పుకుంటూ కొత్త జీవోలు తీసుకొచ్చి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేక్ జర్నలిస్టులను ఏరి వేత పేరుతో వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గం మున్సిపాలిటీ మండలలో పనిచేసే జర్నలిస్టులతో పాటు డెస్క్ లో పనిచేసే వారికి కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. జీఓ 252 సవరించాకే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. గణేష్, యం. సైదులు జిల్లా కలెక్టర్, డీపీఆర్వో లను డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టులు నష్ట పోతున్నార న్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా కోతలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. పనిచేసే జర్నలిస్టు అక్రిడేషన్ కార్డులు తప్ప మరి ఏవి కూడా ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయని తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులను సైతం ఇవ్వకుండా ఏండ్ల పాటు పనిచేస్తున్న జర్నలిస్టులను అవమానాల పాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ మరోసారి వర్కింగ్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డు లు వచ్చేలా జీవో ను సవరించిన తర్వాతే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని లేదంటే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఓ, డీపీఆర్వో లకు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేస్తూ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సురేష్, ఎండి కాజా పాషా, జిల్లా డెస్క్ జర్నలిస్ట్ లు సంఘం రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్, రాజేందర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, సుదర్శన్, మణి, నర్సింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు క్రాంతి, అంజి, శ్రీశైలం, శ్రీనివాస్, శివ, నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులు పల్లటి జగన్, రాఘవేందర్ గౌడ్, శంకర్, సురేందర్, నర్సింహా, భూచ్చన్న, భగవంతు, జర్నలిస్ట్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కుట్టు మిషన్ల పంపిణీ

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- నూతన బడ్జెట్ లో సింహభాగం బీసీలకే
- నేతన్న భరోసాకు రూ.250 కోట్లే కేటాయింపు
- రూ.500 కోట్లతో 20 ఎంజేపీ స్కూళ్ల భవనాల నిర్మాణం
- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు డెడికేటెడ్ కమిషన్ నియామకం
- బీసీ రక్షణ చట్టానికి తుది రూపు ఇస్తున్నాం
- టీడీపీతోనే బీసీలకు రాజకీయ ప్రాధాన్యం
- బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్ పై చర్చలో మంత్రి సవిత



అమరావతి, నేటి శుభోదయ ::: బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు త్వరలో కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్య మిస్తున్నారని, బడ్జెట్ లో సింహభాగం నిధులు వారికే కేటాయించారని తెలిపారు. 20 నెలల కూటమి ప్రభుత్వ పాలన బీసీల అభ్యున్నతికి ఇచ్చిన హామీలతో ఇవ్వని హామీలను సైతం అమలు చేశామన్నారు. నేతన్న భరోసా పథకం కింద రూ.250 కోట్లు వెచ్చించనున్నామన్నారు. 2026-27 బడ్జెట్ కు సంబంధించి అసెంబ్లీలో బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్ పై చర్చ సందర్భంగా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ బీసీలకు ప్రాధాన్యమిచ్చి వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు బీసీలకు రెండు కళ్లవంటి వారన్నారు. 3.32 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ లో వెనుబడిన తరగతులకు రూ.51,020.56 కేటాయించారని వెల్లడించారు. నూతన బడ్జెట్ లో సింహభాగం నిధులు బీసీలకే కేటాయించారన్నారు. 20 నెలల కూటమి ప్రభుత్వ పాలన బీసీల అభ్యున్నతికి ఇచ్చిన హామీలతో ఇవ్వని హామీలను సైతం అమలు చేశామన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేశామని, గీత కులాలకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని తెలిపారు. నాయీబ్రాహ్మణ సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరాను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచామన్నారు. సముద్రంలో చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు, దేవాలయ సేవల్లో ఉన్న నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచామని తెలిపారు.

### త్వరలో కుట్టు మిషన్లు

ప్రతి ఇంటి నుంచి ఒకరు వ్యాపారవేత్తగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు త్వరలో కుట్టు మిషన్లు అందజేయనున్నామన్నారు. రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 అమలు చేయనున్నామని, ఈ పథకంలో భాగంగా లబ్ధిదారులకు

### బీసీల రక్షణ చట్టానికి తుది రూపు

ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మగ్గం నేసే చేనేతలకు 200 యూనిట్ల వరకు, మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయబోతున్నామని మంత్రి సవిత తెలిపారు. చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వ తదుపరి చర్యకు పంపించామన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం రూపకల్పనకు తుది రూపు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఇటీవలే రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్ ను నియమించామన్నారు. ఈ కమిషన్ కు నివేదిక అందజేయడానికి 45 రోజుల గడువు విధించామని మంత్రి సవిత తెలిపారు.

### రూ.500 కోట్లతో ఎంజేపీ స్కూళ్ల నిర్మాణం

అన్ని గురుకుల పాఠశాలల్లోని విద్యార్థుల రక్షణ మరియు సౌకర్యార్థం సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లతో పాటు గురుకుల పాఠశాలల్లో కూడా పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించుట కొరకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. 6 ఎంజేపీ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. 20 ఎంజేపీ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలకు శాశ్వత భవనాల నిర్మాణానికి సాస్కి పథకం కింద రూ.500 కోట్లు మంజూరు చేయనున్నామన్నారు. సింహాచలం మరియు టేకులోడు ఎంజేపీ స్కూల్ లో ఐఐటి, నీట్ ప్రత్యేక కోచింగ్ కేంద్రాల ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రూ.22 కోట్లు వెచ్చించి గురుకులాలకు, వసతి గృహాలకు అవసరమైన వంట పాత్రలు సరఫరా చేశామన్నారు. అన్ని వసతి గృహాల్లోనూ యూపీఎస్ లు, అన్ని వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాలికల వసతి గృహాల్లో రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం మరియు సౌకర్యం కొరకు అన్ని వసతి గృహాల్లోనూ మస్కిటో ప్రూఫింగ్ ఏర్పాటు చేశామన్నారు.

### రూ.250 కోట్లతో 'నేతన్న భరోసా' అమలు

నూతన బడ్జెట్ లో ఎన్టిఆర్ భరోసా పథకం కింద 30 లక్షల మంది బీసీలకు రూ. 11,913.21 కోట్లు కేటాయించామని మంత్రి సవిత తెలిపారు. తల్లికి వందనం పథకం కింద తల్లి ఖాతాకు ఒక్కో పిల్లవానికి రూ. 15,000 చొప్పున అందించేందుకు రూ. 4,097.63 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దీపం--2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ. 1,383.62 కోట్లు కేటాయించామన్నారు. నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు ఉచిత విద్యుత్కు రూ.50 కోట్లు, నేతన్నలకు విద్యుత్ సబ్సిడీకి రూ. 150 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఆర్థిక సహాయానికి రూ. 250.42 కోట్లు, నేతన్నలకు ముడి సరకుల కొనుగోలు, మగ్గాల మరమ్మతుల సహాయానికి రూ. 226.11 కోట్లు, నేతన్న భరోసా పథకం కోసం రూ.250 కోట్లు కేటాయించామని మంత్రిసవిత తెలిపారు. ఈ పథకం కింద నేతన్నలకు ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేయనున్నామన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గాల 2026--27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 10,699.33 కోట్లు కేటాయించామన్నారు.

### బీసీల ద్రోహి జగన్

జగన్ ప్రభుత్వంలో బీసీలతో పాటు అన్ని వర్గాల వారిని ఇబ్బందులు పాలయ్యారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. ఆ అయిదేళ్లలో ప్రశ్నించిన బీసీ నాయకులపై కేసులు పెట్టారన్నారు. బీసీ బిడ్డల చదువులను నిర్లక్ష్యం చేస్తూ, సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు సరిపడా నిధులు ఇవ్వలేదన్నారు. బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని మంత్రి సవిత మండిపడ్డారు.

### బీసీలకు చంద్రబాబుతోనే రాజకీయ ప్రాధాన్యం

బీసీలకు రాజకీయ ప్రాధన్యమిస్తున్న సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత కొనియాడారు. కేబినెట్ ఎనిమిది మంత్రులను, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడిని, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును ఇలా అన్ని కీలక పదవుల్లోనూ బీసీలను సీఎం చంద్రబాబు నియమించారని మంత్రి సవిత తెలిపారు.

## ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు

### ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆధ్వర్యంలో నిర్వహించగా నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మేయర్, కమిషనర్ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యలను శ్రద్ధగా విన్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులను వెంటనే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వానికి ప్రాధాన్యమని, అధికారులు బాధితులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఉప కమిషనర్ శ్రీనివాస్, సహాయ కమిషనర్ అనిల్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ, ఇంజనీరింగ్, అధికారులు పాల్గొన్నారు.

## పోలీసులకు లొంగిపోయిన ఉడతనేని వికాస్ చౌదరి

ఖమ్మం, నేటి శుభోదయ ::: సైబర్ నేరాల దోపిడీ కేసులో కీలక నిందితుడు ఉడతనేని వికాస్ చౌదరి ఖమ్మం జిల్లా కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ముందు లొంగిపోయాడు. రూ. 549.95 కోట్ల సైబర్ నేరాల దోపిడీ కేసులో వికాస్ చౌదరి రెండు నెలలుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్న సంగతి తెలిసిందే. ముందస్తు బెయిల్ కోసం చేసిన యత్నాలు విఫలం కావడంతో గత్యంతరం లేక వికాస్ చౌదరి పోలీసులకు లొంగిపోక తప్పలేదని తెలుస్తోంది.

## ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్టుకు నిరసన



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 23(నేటి శుభోదయ):బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన దానికి ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో నిరసన తెలిపిన దానికి ఉమామహేశ్వర్ రెడ్డి,వనిత రెడ్డి,కొమురయ్యతో కలిసి మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి నిరసనలో పాల్గొని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చురకలు అంటించారు.

## నర్రపల్లి గ్రామంలో సెల్ ఫోన్ సిగ్నల్ సమస్య తీరినట్లే

### నర్రపల్లి గ్రామ సర్పంచ్ ఓర్సు హేమలత శ్రీహరి, ఉప సర్పంచ్ వేగల వేణుగోపాల్ రెడ్డి. నెట్వర్క్ సంస్థ బిఎస్ఎన్ఎల్ కోసం స్థలం సేకరణ.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 23: సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నెర్రపల్లి గ్రామానికి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ కోసం సర్పంచ్ హేమలత శ్రీహరి పిలుపు మేరకు ప్రిన్సిపల్




జనరల్ మేనేజర్ శ్రీధర్ అలాగే డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ అలాగే జితేందర్ సింగ్ గ్రామానికి విచ్చేసి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ విస్తరించడానికి స్థలాన్ని చూడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఓర్సు హేమలత శ్రీహరి అలాగే ఉప సర్పంచ్ వెలగ వేణుగోపాల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/ పెద్దపల్లి, ఫిబ్రవరి- 23 నేటి శుభోదయ: జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ లు జె. అరుణ శ్రీ, డి. వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.....ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు . జిల్లాలో జనరల్, వొకేషనల్ కలిపి మొత్తం 10367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని, వీరి కోసం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని, పరీక్ష కేంద్రాలలో కొంతమంది ముందస్తుగానే సెల్ ఫోన్లు, స్టడీ మెటీరియల్ పెట్టుకునే అవకాశం ఉంటుందని, పరీక్షల కంటే ముందే పూర్తి స్థాయిలో పరీక్ష కేంద్రాన్ని ఒకసారి చెక్ చేసుకోవాలని కలెక్టర్ చూపించారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల వరకు ఎటువంటి పార్కింగ్ పెట్టవద్దని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డిఓలు గంగయ్య, సురేష్,ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత అధికారులు, చీఫ్ సూపరెండెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు పెంచాలి

### ఎడిషన్ సెంటర్లకు నాలుగు కార్డుల విధానం సరికాదు
### గతంలో మాదిరి అందరికీ కార్డులు ఇవ్వాలి
### డెస్క్ జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టించే చర్యలను ఖండిస్తున్నాం
### టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి, డీజేఎఫ్ టీ ఖమ్మం జిల్లా అడ్ హక్ కార్యదర్శి అచ్చిరెడ్డి
### కలెక్టర్ అనుదీప్ కు వినతి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ




ఖమ్మం, నేటి శుభోదయ ::: డెస్క్ జర్నలిస్టులకు గతంలో మాదిరి అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, డెస్క్




జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ కార్యదర్శి కేతిరెడ్డి అచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేసే చర్యలను ఖండించాలని కోరారు. డీజేఎఫ్ టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టికి వినతి పత్రం సమర్పించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీనికి ముందు డీ జే ఎఫ్ టీ తో కలిసి, టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. కలెక్టరేట్ గేటు ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు.

### డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దు

డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించి అన్యాయం చేయొద్దని ఖదీర్, శ్రీనివాసరెడ్డి, అచ్చిరెడ్డి కోరారు. జీవో 252 ద్వారా అక్రిడిటేషన్లను పెంచుతున్నట్టే పెంచుతూ.. రకరకాల కొర్రీలు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల కుదించటాన్ని తీవ్ర అన్యాయంగా పరిగణిస్తున్నామని తెలిపారు. డెస్క్ జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టించే విధంగా అక్రిడిటేషన్ల కార్డుల కేటాయింపులు ఉండటం సమంజసం కాదన్నారు. ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. గతంలో ప్రతి జిల్లా (33 జిల్లాలు)కు ఐదుగురికి, ఎడిషన్ జర్నలిస్టులందరికీ అడ్రిడిటేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ఇప్పుడు, కేవలం ఎడిషన్ సెంటర్ కు నాలుగు అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమన్నారు. ఈ నిబంధన వల్ల చాలామంది డెస్క్ జర్నలిస్టులు అక్రిడిటేషన్లకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పనిచేసినా ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేరువేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు నలుగురికి పైగా సబ్ ఎడిటర్లు ఉంటారని చెప్పారు. ఒక్కో ఎడిషన్లో మూడు నుంచి ఆరు జిల్లాలున్నాయని వాటికి అనుగుణంగా అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం ఎడిషన్ కు నాలుగు కార్డులే ఇస్తే కనీసం ఆ జిల్లాల ఇన్చార్జిలకు కూడా అక్రిడిటేషన్లు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. అక్రిడిటేషన్ లు లేని కారణంగా డెస్క్ జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని, విధులు ముగించుకొని అర్ధరాత్రి ఇండ్లకు చేరే డెస్క్ జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి ఉందని, అలాంటప్పుడు వారికి అక్రిడిటేషన్లు లేకపోతే రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రకరకాల కొర్రీలతో అక్రిడిటేషన్లు కుదించటం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎలాంటి కొర్రీలు లేకుండా అక్రిడిటేషన్



కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కూరాకుల గోపి, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాఘవేంద్ర మూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎన్. మధుశ్రీ, జానీపాష, డీజేఎఫ్ టీ నాయకులు వీసారపు అంజయ్య, బంకా వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, ప్రసాద్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చింతకాని ప్రసాద్, అర్షద్, గోపీ, షకీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు హెల్మెట్ ధరించండి

### రోడ్డు ప్రమాదాలు నివారమే లక్ష్యం
### జర్నలిస్టుల ఉచిత హెల్మెట్ పంపిణీ బ్రోచర్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ జగదీష్
### వచ్చేవారం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ
### మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్



అనంతపురం, నేటి శుభోదయ ::: అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలు జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క జర్నలిస్టు మీద ఉంది అని జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నదే జిల్లా పోలీస్ శాఖ




లక్ష్యమని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని ఎస్పీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ప్రచార పోస్టర్ను జిల్లా ఎస్పీ పి జగదీష్, జిల్లాలోని ట్రైని ఐపీఎస్ అధికారి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి ప్రారంభించారు. జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెల్మెట్ ధరించాలి రోడ్డు ప్రమాదాలు నివారించాలి అనే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఇది అన్ని వర్గాలకు స్ఫూర్తినిస్తుందని వర్కింగ్ జర్నలిస్టులందరినీ అభినందిస్తున్నానని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని వాటిని తగ్గించాలని లక్ష్యంతో నో హెల్మెట్ నో పెట్రోల్ అనే కార్యక్రమాన్ని తీసుకున్నామని ప్రజల నుంచి స్పందన బాగున్నదని అది ఇంకా కొనసాగిస్తామని కొంత పని ఒత్తిడితో కొంత నిదానంగా జరుగుతున్నదని ఎస్పీ జగదీష్ అన్నారు. జిల్లాలో సరాసరి రోజుకి 40 నుంచి 50 మంది హెల్మెట్ లేకుండా ఉండడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని అది లేకుండా చూడాలన్నదే తమ ప్రయత్నమని ఎస్పీ జగదీష్ అన్నారు జిల్లాలోని ప్రజలు యువత అందరూ పోలీస్ శాఖకు సహకరించాలని అందరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అలా చేసినప్పుడే ప్రమాదాలు నివారించవచ్చునని అది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేక చొరవ చూపి ఒక్కరు హెల్మెట్ ధరించాలి అని ప్రజల్ని చైతన్యవంతులు చేస్తున్న కార్యక్రమానికి వర్కింగ్ జర్నలిస్టుగా మద్దతు ఇవ్వాలనేటువంటి ఉద్దేశంతో మేము కూడా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టు అందరికీ వచ్చేవారం ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ జగదీష్ ని వర్కింగ్ జర్నలిస్టులు యూనియన్ గా అభినందిస్తున్నామని ఈ కార్యక్రమానికి వర్కింగ్ జర్నలిస్టుగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రాబోవు రోజుల్లో కొనసాగిస్తామని ఎక్కువ జిల్లాల్లో ఉచితంగా హెల్మెట్లు ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పంపిణీ చేస్తుందని వచ్చేవారం అనంతపురం జిల్లా నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని అనంతపురం నగరంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేస్తామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు షాకీర్, వెంకటేష్, రమణారెడ్డి, దాదు నాయక్ జానీ, త్యాగరాజ్ ,వెంకట్ , మురళి, ప్రసాద్ పెద్ద ఎత్తున నగరంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించాలని అంటున్న ఆరోగ్య నిపుణులు

నేటి, శుభోదయ ::: ఫిబ్రవరిలో వాతావరణము కాస్త చల్లగానే ఉంటుంది.కానీ బయట చూస్తేఎండలుమండిపోతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలు ఉక్కి రిబిక్కిరి చేస్తున్నాయి.మధ్యాహ్నం వేళల్లో భగభగ మండుతున్న ఎండను చూసి ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు.ఇ ఇప్పుడే ఇలా ఉంటే ముందు ముందు ఇంకెలాంటి పరిస్థితి ఉంటుందో అని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వేసవి కాలం ప్రారంభం దశలోనే..ఎండలుమండిపోతున్నాయి.ఇప్పుడే ఇలా ఉంటే.. ఏప్రిల్..మే నెల ఎలా ఉంటాయో అనిప్రజలు భయపడిపోతున్నారు.ఎండ వేడిమి నుండి ఆరోగ్యాన్ని కా పాడుకోవడానికి ఆరోగ్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.

### ఎండ దెబ్బ నుండి రక్షణ, వేసవి జాగ్రత్తలు

వేసవికాలం రాగానే భానుడు భగభగలు మొదలయ్యాయి.పెరిగే ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ..డీహైడ్రేషన్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ చిట్కాలను పాటిస్తే ఎండాకాలంలో కూడా ఆరోగ్యంగా ఉండవచ్చు.

### నీరు ఎక్కువగా తాగండి

వేసవిలో శరీరంలో నీరు చెమట రూపంలో బయటకు పోతుంది.అందుకే దా హం వేయకపోయినా..తరచుగా నీరు

# ఫిబ్రవరిలోనే మండుతున్న ఎండలు




తాగుతూ ఉండాలి. కొబ్బరి నీళ్లు..మ జ్జిగ..నిమ్మరసం వంటి సహజ పానీయాలు తీసుకోవడం చాలా ఉత్తమం.కె ఫిన్ ఎక్కువగా ఉంటే కాఫీ..టీలను తగ్గించడం మంచిది. పానీపూరి..వేపుళ్లు, హోటల్స్ ఫుడ్స్ తదితర బయట ఫుడ్ కు దూరంగా ఉండాలి.

### పండ్లు, కూరగాయలు

శరీరంలో నీటి శాతం పెంచే తాజా పండ్లను అధికంగా తీసుకోవాలి.నీటి శా తం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, కర్బూజా, కీరదోస, సొరకాయ వంటి వా టిని డైట్ లో చేర్చుకోండి.రోడ్డు పక్కన అమ్మే కట్ చేసిన పండ్లను తినక పోవడమే మంచిది.

### ఎలాంటి దుస్తులు వాడాలి

లేత రంగులో ఉండే పలచని కాటన్ దుస్తులు ధరించాలి. ఇవి చెమటను పీ ల్చుకుని శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.బిగుతుగా ఉండే దుస్తులు కంటే.. వదులుగా ఉండేవి ఎంచుకోండి.

### ఇతర సూచనలు

కనీసం రోజుకు రెండుసార్లు స్నానం చేయడంవల్ల శరీరం చల్లబడుతుంది.ఇం టికి కిటికీలకు, కర్టెన్లు వాడటం ద్వారా లోపలికివేడి రాకుండా చూసుకోవచ్చు పిల్లలు, వృద్ధుల విషయంలో అదనపు జాగ్రత్తలు అవసరమని ఆరోగ్య నిపు ణులు చెబుతున్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620


## అత్యంత వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల కేవీఎం పాఠశాల శ్రీమతి కత్తుల వీరమ్మ స్మారక బాలికోన్నత పాఠశాల నందు ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు (1987 నుంచి 1997) వరకు చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక గొల్లగూడెం లో గల చేరుకూరి మామిడి తోట యందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యందు ఉపాధ్యాయులు జానకి టీచర్, సరళ టీచర్, చిట్టెమ్మ టీచర్, ఫ్లారెన్స్ టీచర్, శోభ టీచర్ పాల్గొని విద్యార్థులతో తమ అనుభవాలను తమ విలువైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. విద్యార్థులు ఈ స్థాయికి రావటానికి పడ్డ కష్టం గురించి మాట్లాడటం పూర్వ విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు ఎంతో సంతోషపడ్డారు. అలాగే ఈ సమ్మేళనంలో విద్యార్థి విద్యార్థులు మాట్లాడి ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాన్ని నెరవేసుకున్నారు. అలాగే వాళ్ళు ఎంత కష్టపడి ఈ స్థితికి చేరుకున్నది వివరించారు. ముందు తరాలు వారు కూడా వీరిని అనుసరించాల్సిందిగా ఉపాధ్యాయులు కోరుకున్నారు.



## కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వై జంక్షన్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి చేయి విరిగిన నిర్లక్ష్యం..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 23 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం దెబ్బతిన్న స్థితిలో కనిపిస్తోంది. విగ్రహం చేయి విరిగిపోయి చాలా రోజులుగా అలాగే ఉండగా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి కారణమైంది. రాష్ట్ర గౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ విగ్రహం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం సరైంది కాదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. రోజూ వందలాది మంది రాకపోకలు సాగించే ముఖ్య కూడలిలో ఇలాంటి పరిస్థితి ఉండటం బాధాకరమని వారు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీపీ మరియు సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి విగ్రహాన్ని మరమ్మతు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## నేటి నుండి మంథనిలో గరికపాటి ప్రవచనములు

**శ్రీ అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో ఘనంగా ఏర్పాట్లు**

**భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు**

**అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్**



మంథని, ఫిబ్రవరి -23, నేటిశుభోదయ : నేటి నుండి మూడు రోజుల పాటు 24, 25, 26 తేదీలలో మహా సహస్రావధాని పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహా రావు ప్రవచనములకు ఘనంగా ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మంథనిలోని మణికంఠ కళా ప్రాంగణం అయ్యప్ప దేవాలయం లో నిర్వహించుటకు నిర్ణయించనున్న ఈ కార్యక్రమానికి భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. గరికిపాటి నరసింహారావు మంథని కి ఆహ్వానించుటకు ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీలో కన్వీనర్. మంథని మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ ప్రవళిక, ఆహ్వానితులుగా కొంతం సత్యనారాయణ, కొండ శంకర్ విజయలక్ష్మి , సభ నిర్వాహకులుగా అవధాని మోహన్ సినిమాలను నియమించారు. మంత్రపురి ధర్మ ప్రచార సమితి మంథని ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మంథనిలోని మణికంఠ కళా ప్రాంగణం అయ్యప్ప దేవాలయం లో నిర్వహించుటకు అయ్యప్ప ఆలయ కమిటీ భక్త బృందంచే ఈ కార్యక్రమం నిర్వహణకు ఘనంగా ఏర్పాటు పూర్తి చేశారు. కార్యక్రమం 24 తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి మంథని లోని గాంధీ చౌక్ ద్వారా భక్త బృందంచే కోలాటాలతో వేద పండితుల వేదాధ్యయనంతో పురవీధుల నుండి శోభాయాత్రతో ప్రారంభమై మణికంఠ కళా ప్రాంగణము చేరుకుంటుందని వారు తెలిపారు. వారిని వారి కుటుంబ సభ్యులను అయ్యప్ప దేవాలయ కమిటీ సన్మానించిన తర్వాత కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కావున మంథని పుర ప్రముఖులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్త బృందం అందరూ ఆహ్వానితులుగా భావించి సహకరించాలన్నారు. డాక్టర్ గరికిపాటి నరసింహారావు గఇచ్చేటువంటి సందేశాన్ని సంతృప్తిగా స్వీకరించి వెళ్ళవలసినదిగా మీ అందరిని ప్రార్థిస్తున ఆలయ కమిటీ భక్త బృందం ఈ కార్యక్రమం నిర్వహణ జరుగును. కార్యక్రమం 24 తేదీ నాడు సాయంత్రం ఐదు గంటల నుండి మంథని. లోని గాంధీ చౌక్ ద్వారా భక్త బృందం చే కోలాటాలతో వేద పండితుల వేదాధ్యయనంతో పురవీధుల నుండి శోభాయాత్రతో ప్రారంభమై మణికంఠ కళా ప్రాంగణము చేరుకుంటారని వారు తెలిపారు.



## పార్టీ కార్యాలయంలోనే కార్మికులకు లేబర్ కార్డు అప్లై చేయిస్తున్న కమ్యూనిస్టు నాయకులు



రాజేంద్రనగర్,ఫిబ్రవరి23)నేటి శుభోదయ)భవన నిర్మాణ కార్మిక సంఘం లేబర్ కార్డులను అప్లై చేస్తున్న భవన నిర్మాణం కార్మికులు సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏ ఆర్ దేవరాజ్ భవన్ లో మీసేవ అధికారులు, సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,జిల్లా సమితి సభ్యులు జే ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జి విజయ్ ఆనంద్ గౌడ్,ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండలం ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా,సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి సత్యం,మండల కౌన్సిల్ సభ్యులు జె సదానంద గౌడ్,శ్రీరాములు,మధు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న సాంబయ్య కి కనకమామిడి నరేందర్ గౌడ్ ఆర్థిక సాయం..



ఫిబ్రవరి 23 శేరి లింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన సాంబయ్య ఆరోగ్యం బాగా లేక కూకట్ పల్లి రామ్ దేవ్ రావు హాస్పిటల్ లో ఉన్నాడని తెలుసుకొని కనక మామిడి నరేందర్ పరామర్శించారు అనంతరం డాక్టర్ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సుహృత్ ట్రస్ట్ ద్వారా 20000/- రూపాయల చెక్ ను ఇచ్చారు. ఈ సందర్భంగా కనకమామిడి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సాంబయ్య కుటుంబానికి ఇంకా ఏమైనా అవసరం ఉన్న ఆదుకుంటామని, నేనున్నానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సాంబయ్య కుటుంబ సభ్యులు నరేందర్ గౌడ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీల పంచాయితీలకు జర్నలిస్టులను బలి చేస్తారా..?

**అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగాలి..**

**టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ కేపి**

**కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిన షాద్ నగర్ జర్నలిస్టులు**

**జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరైన జర్నలిస్టులు**

**డిఆర్ఓ సంగీతకు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు**

**జీవో సవరణ అయ్యేంతవరకు జిల్లా అక్రిడియేషన్ కమిటీ వేయొద్దని డిపిఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ**

**జర్నలిస్టులకు సంఘీభావం తెలిపిన సిపిఐ నేత పానుగంటి పర్వతాలు**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 23: రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పంచాయతీలకు జర్నలిస్టులను బలి చేయొద్దు.. అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియను నిరంతరం చేపట్టాలి.. గుర్తింపు లేని జర్నలిజం ఎందుకు..? ఎవరిని ఇబ్బంది పెట్టేందుకు ఈ నిర్ణయం.. అంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపి) ప్రశ్నించారు. అక్రిడియేషన్ కార్డులలో కోత విధించడంపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు శేరీబాయి గణేష్, సైదులు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు, కౌన్సిల్ సభ్యులు, సురేష్ ఎండి ఖాజా పాషా, జిల్లా నాయకులు సుదర్శన్, ఎలికట్ట శ్రీశైలం తదితరులు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉన్న ఒక్క గుర్తింపు కార్డును తొలగిస్తే ఇక వారికి ప్రయోజనం ఏముంటుందని? ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అర్హత లేని వారికి కార్డులు ఇవ్వమంటూ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు అర్హత ఉన్న వారిని సైతం పక్కన పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా 20 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేస్తున్న పాత్రికేయులు కూడా గందరగోళంలో పడ్డారని, తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి అర్హత ఉన్నవారికి అందజేయాలని కోరారు. లేదంటే ఊరుకునేది లేదని ఆందోళన మరింత పెద్దది అవుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఉన్న ప్రచండ యుద్ధాన్ని జర్నలిస్టులపై ప్రయోగించోదని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జీవోలు సవరించాలని లేదా రద్దు చేయాలని పాత విధానం ప్రకారమే అక్రీడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి డిఆర్ఓ సంగీతకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా నాయకులతోపాటు డిపిఆర్ఓ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా అక్రిడియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటుకు ముందే ప్రభుత్వ నిబంధనలు సవరణ జరగాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనుగంటి పర్వతాలు తదితరులు పెద్ద ఎత్తున జర్నలిస్టులకు సంఘీభావం తెలియజేస్తూ అక్రిడేషన్ కార్డులను వెంటనే రాతగల జర్నలిస్టులకు మంజూరు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు.

### భారీగా తరలిన జర్నలిస్టులు..

అక్రిడియేషన్ కార్డులపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనకు షాద్ నగర్ మంచి భారీ ఎత్తున జర్నలిస్టులు తరలారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జర్నలిస్ట్ కేపీ, టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనాలలో ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. షాద్ నగర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, ఎలికట్ట శ్రీశైలం, రంగనాథ్, బూర్గుల రమేష్, మల్చలం రమేష్, నరసింహారెడ్డి, రాకేష్, సాయినాథ్ రెడ్డి, జగన్, రవితేజ, రాకేష్, దర్శనం శంకర్, జగన్, ధరంపాల్ సింగ్, షకీల్, రియాజ్, ఆవుల రమేష్, సిటీ కేబుల్ శివ, సికె న్యూస్ శేఖర్, కేశంపేట విలేకరులు నరేందర్, భాస్కర్, రాజశేఖర్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# అధిక వేగం..అనర్ధాలకు మూలం..

**వేగం కన్న ప్రాణం మిన్న...జాగ్రత్తగా వాహనాలు నడపాలి.**

**కంటి చూపు వాహనదారులకు ప్రధానం.**

**డ్రైవర్లకు ఉచితంగా కంటి చూపు పై ప్రత్యేక శిబిరం ఏర్పాటు.**

**హాజరైన ట్రాఫిక్ డీసీపీ.శివమ్ ఉపాధ్యాయ ఐపిఎస్,మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్.**

**పాల్గొన్న షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ,సీఐ విజయ్ కుమార్,ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్.**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 23: వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలంటే ముందుగా మెరుగైన కంటి చూపు చాలా ముఖ్యమని,అందుకోసం ప్రతి ఒక్క డ్రైవర్లు చెకప్ లు చేయించుకోవాలని సూచించారు ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివమ్ ఉపాధ్యాయ ఐపీఎస్... రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్,అభయ్ సారధి కార్యక్రమాన్ని షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్,లా అండ్ ఆర్డర్ పోలీసుల




ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివమ్ ఉపాధ్యాయ ఐపీఎస్., మహేశ్వరం ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్, షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ ఐపిఎస్, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్,పట్టణ సీఐ విజయ్ కుమార్ హాజరయ్యారు.ఇందులో భాగంగా ముందుగా 142 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరం వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివమ్ ఉపాధ్యాయ మాట్లాడుతూ...రోడ్డు భద్రత అనేది ఒక క్లిష్టమైన సమస్య.ఇది రోజు వారి జీవితాలను ప్రభావితం చేస్తుందని,దీనిని పరిష్కరించడానికి అవగాహనను వ్యాప్తి చేయడానికి మరియు సురక్షితమైన పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం జాతీయ రహదారి భద్రత కార్యక్రమాలతో పాటు ప్రతి ఒక్కరు సురక్షితంగా వాహనాలు నడిపి క్షేమంగా గమ్యానికి చేరేలా ప్రతి ఒక్క పోలీసులు అటు వాహనదారులకు ఇటు డ్రైవర్లకు,ప్రజలకు అవగాహనా చేస్తూ కృషి చేస్తున్నారని అన్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ అతిపెద్ద గోరం.

డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది చాలా అతిపెద్ద నేరమని, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల మీతో పాటు అటు ప్రయాణికులకు ఇటు కుటుంబాలకు తీరని అన్యాయం చేసినట్లు అవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు వాహనదారులు డ్రైవర్ మద్యం పూర్తిగా మానేసి సురక్షితంగా వాహనాలు నడిపి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. నేడు మద్యం అనేది ఒక మహమ్మారిలా ప్రతి ఒక్కరిని ఆవహించి ఉందని తద్వారా మత్తులో ఎలా నడిపిస్తామో ఏం చేస్తున్నామో తెలుసుకోకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు,మరణాలు, సంఘటనలు,దుర్ఘటన జరుగుతున్నాయని గుర్తు చేశారు.రహదారి భద్రత నిబంధనలను వారికి వివరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగాహెల్మెట్ ధరించాలన్నారు.వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని,సిగ్నల్ జంపింగ్,అతివేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని అన్నారు.అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు.ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, డిస్ట్రాక్టెడ్ డ్రైవ్, పని ఒత్తిడి వల్ల నిద్రపోతూ డ్రైవింగ్ చేయడం,ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం,ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, డేంజరస్ డ్రైవింగ్ వీటి వల్ల జరిగే ప్రమాదాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టోల్గేట్ ఇంచార్జ్ ఎస్ఐ.ఇబ్రహీం,ట్రాఫిక్ పోలీసులు,రాయికల్ వాస్తవ్యులు శ్రీనివాస్, రామేశ్వరం వాస్తవ్యులు సురేష్, అన్నారం వాస్తవ్యులు రామకృష్ణ పాల్గొన్నారు

# గ్రామకంఠం భూములకు గ్రహణం

**శేరిగూడభద్రాయపల్లిలో దోచుకునోళ్ళకు దోచుకున్నంత..**

**వరుస ఫిర్యాదులు అందినా పట్టించుకోని పంచాయతీరాజ్ శాఖ..**

**రూ.కోట్లు విలువ చేసే భూములకు ఎసరు..**

**అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు, కబ్జాదారులు.. క్విడ్ ప్రోకో..!**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 23: నిరుపేదలకు నివాసయోగ్యం కోసం సర్వే నంబర్లు లేకుండా వదిలిన ఖాళీ స్థలాలు గ్రామ కంఠం (ఆబాది) భూములు అంటారు. ఇప్పుడు ఈ భూములకు గ్రహణం పట్టుకుంది. రూ.లక్షలు విలువ చేసే ఈ స్థలాలపై అక్రమార్కుల కన్ను పడింది. వరుస పెట్టి స్థలాలను కాజేస్తున్నా.. అటు అధికారులు, ఇటు పాలకవర్గంలోని కొందరు కిమ్మనకపోవడం వెనక మాతలబెంటో అర్థం కావడం లేదు.

### ఇదిగో ఇక్కడ..

పంచాయతీ పరిధిలో ఇటీవల ఓ వ్యక్తి గృహ నిర్మాణం కోసం అనుమతులు పొందాడు. పాత ఇంటి స్థలం కంటే కొంత మొత్తంలో ఎక్కువ గజాలు ఉన్నట్లుగా ప్లాన్ గీయించినా సరేలే.. అని అంగీకరించారు. ఇక్కడే అతని కక్కుర్తి మరింత బలపడింది. తను చూపించిన స్థలం కంటే రెండింతలు స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణాన్నీ చేపట్టాడు. ఈ విషయంపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. పైపెచ్చు అక్రమార్కులకు వత్తాసు పలికారు కూడా. ఇదే అదనుగా భావించిన మరో కబ్జాదారు గ్రామానికి ఆనుకుని ఉన్న పలుగురాళ్ల గుట్టను సుమారు 500 గజాల మేర తాజాగా చదును చేసి, కబ్జా చేశాడు. ఈ విషయాన్నీ మరో మారు పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకున్నారు. కానీ కబ్జా పర్వాన్ని ఆపలేకపోయారు. అనధికారిక లేఅవుట్ లో ప్లాట్లు కొనుగోలు చేయరాదని పంచాయతీ కార్యదర్శి పాతిన బోర్డును ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన ఓ నేత రాత్రికి రాత్రి దాన్ని కూల్చాడు. వరుస పెట్టి ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్న అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



### అభివృద్ధి పనులకు భూములు కరువు

భూముల ధరలకు రెక్కలు రావడంతో గజం విలువ తక్కువలో తక్కువ రూ.15000 పలుకుతోంది. దీంతో ప్రభుత్వ సంబంధిత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు స్థలాల కొరత ఏర్పడింది. స్థలాలు లేక కొన్ని గ్రామాల్లో అంగన్వాడీల నిర్మాణం, కొత్తూరు పురపాలక కేంద్రంలో ఆసుపత్రి భవనం నిర్మాణానికి నోచుకోవడం లేదు. శేరిగూడ భద్రయపల్లి గ్రామంలోను డ్వాక్రా భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు అయ్యాయి. అధికారులు స్థలం చూపించకపోవడంతో నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ఇలాంటి సమయంలో ఉన్న కాస్తంత భూమిని భావితరాల అవసరాలకు కాపాడాల్సిన వారు ఇలా అప్పనంగా దోచిపెట్టడం వెనక క్విడ్ ప్రోకో సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇందులో ఎవరి వాటా ఎంత అనేది పెరుమాళ్లకెరుక

# ఖండించండి కులోన్మాదుల దాడులను!

**2నెలల చిన్నారి మృతి, నిందితుల పై హత్య నేరం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలి**

**కుమ్మెర జాతరలో రజకుల పై దాడిని ఖండించిన తిరుమణి రాఘవేందర్ గౌడ్**

**అగ్రవర్ణాల నాయకులు జరిపిన కిరాతక దాడిని నిరసిస్తూ,**




**నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్**

నేటిశుభోదయ:తలకొండపల్లి: నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన వారిపై అగ్రవర్ణాల వారు జరిపిన కిరాతక దాడిని నిరసిస్తూ,నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ బీజేపీ నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం ఆలయంలోకి టికెట్ లేకుండా ప్రవేశించారనే సాకుతో గణేష్,చంద్రకళ,మౌనిక అనే రజక కులస్తులపై అగ్రవర్ణాల వారు విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో రెండు నెలల పసిబిడ్డను కాలుతో తన్ని చంపివేయడం మానవత్వాన్నే మంటగలిపేలా ఉందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులపై మర్డర్ కేసు నమోదు: పసిబిడ్డ మృతికి కారణమైన నిందితులపై వెంటనే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి.బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు,ఆ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్,ఎస్పీ తక్షణమే స్పందించి బాధితులకు రక్షణ కల్పించాలి. ఈ ఘటన ముఖ్యమంత్రి సొంత జిల్లాలో జరగడం శోచనీయమని,ఆయన వెంటనే జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు."ప్రజాస్వామ్యంలో కుల వివక్షతో దాడులు చేయడం,పసిబిడ్డను ప్రాణాలను తీయడం క్షమించరాని నేరం తక్షణమే నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాఘవేందర్ గౌడ్

# పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి )**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ పెన్షనర్స్ అసోసియేషన్ (పిఆర్ పిఏ) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సింగరేణి మండలం కారేపల్లి హెడ్ క్వార్టర్ లో నివాసముంటున్న పెన్షనర్స్ కు, కామేపల్లి మండలంలో నివాసం ఉంటున్న పెన్షనర్స్ కు పి ఆర్ పి ఏ సభ్యత్వాన్ని అందజేశారు. అనంతరం జరిగిన



పి ఆర్ పి ఎ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యలమద్ది వెంకటేశ్వర్లు (వైవీ) మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు. పెన్షనర్స్ కు వెంటనే హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, పిఆర్సి ను వెంటనే ప్రకటించి, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేయాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, ఎం సీతారామయ్య, వి. మోహన్ దాస్, పి .మాధవరావు, దామోదర్ రెడ్డి , ఎండి బాబు, సిహెచ్ వెంకటేశ్వర్లు, కే .భద్రయ్య , జివి , రంగారావు, బి .రమాదేవి, బి వెంకటరెడ్డి , ఏ. బిక్షమయ్య, ఎం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి




ఖమ్మం,టి పాలెం, నేటి శుభోదయ ::: రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని తిరుమలయాపాలెం ఎస్సై జగదీష్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' రెండోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం తిరుమలాయపాలెం మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

# రోడ్డు భద్రత పై అవగాహన కల్పించిన సిఐ ఉస్మాన్ షరీఫ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు భద్రతను ప్రజా ఉద్యమంగా మార్చడమే "అరైవ్ అలైవ్--2026" ముఖ్య లక్ష్యమని రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద వాహనదారులకు రహదారి భద్రతపై రఘునాథపాలెం పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను తాము పాటించడంతో పాటు, ఇతరులను కూడా పాటించేలా ప్రేరేపించాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే అంశాలను పరికరంలోకి తీసుకొని హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని అన్నారు. అలాగే తప్పుదారి డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ తో మంత్రి తుమ్మల భేటీ

**ఖమ్మంలో టీటీడీ దేవస్థానానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి**

**ధ్వంసలాపురం రెవెన్యూ పరిధిలో స్థలం కేటాయింపుకు క్యాబినెట్ ఆమోదం**

**ఖమ్మంలో టీటీడీ దేవస్థానానికి 20 ఎకరాలు కేటాయింపు**

**సీఎం రేవంత్‌తో మంత్రి తుమ్మల భేటీ ఫలితం**

**సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాకు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఒక మైలురాయిగా నిలిచే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) దేవాలయ నిర్మాణం కోసం ధ్వంసలాపురం రెవెన్యూ పరిధిలో 20 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకోబడింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, తిరుమల దర్శనానికి వెళ్లలేని భక్తులకు స్థానికంగా టీటీడీ దేవాలయం ఏర్పడితే ఆధ్యాత్మిక అవసరాలు నెరవేరుతాయని ఆయన వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, వెంటనే రెవెన్యూ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలు తడవుగా రెవిన్యూ శాఖ సమన్వయంతో భూమి కేటాయింపునకు కాంగ్రెస్ సర్కారు చర్యలు చేపట్టింది.

### ఖమ్మానికి ఆధ్యాత్మిక కేంద్రమవుతుందా?

ధ్వంసలాపురం పరిధిలో కేటాయించిన 20 ఎకరాల్లో టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణంతో పాటు యాత్రికుల కోసం వసతి గృహాలు, కళ్యాణ మండపం, పార్కింగ్ సౌకర్యాలు, ధార్మిక కార్యకలాపాల కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇది ఖమ్మం నగర అభివృద్ధికి దోహదపడటమే కాకుండా, భక్తులకు మరింత సౌలభ్యం కల్పించనుంది.

### మంత్రి తుమ్మల ధన్యవాదాలు

భూమి కేటాయింపుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. "ఖమ్మం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది. త్వరలోనే టీటీడీ అధికారులతో సమావేశమై నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేస్తాం" అని మంత్రి తుమ్మల వెల్లడించారు.

### అభివృద్ధి, ఆధ్యాత్మికతకు నాంది

ఈ నిర్ణయం ద్వారా ఖమ్మం జిల్లాలో ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఊపిరి లభించనుంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, వ్యాపార వర్గాలకు కూడా లాభాలు చేకూరే అవకాశముంది. క్యాబినెట్ ఆమోదంతో భూమి కేటాయింపు



అధికారికంగా అమలులోకి రావడంతో, టీటీడీ దేవాలయ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల్లో హర్షాతిరేకం రేపుతోంది.

# బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి : ఎస్సై మధిర



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని మధిర ఎస్సై నవిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రెండోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని వైరా ఏసీపీ సారంగపాణి పర్యవేక్షణలో సోమవారం మధిర పట్టణంలోని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అతివేగం, మద్యం మత్తు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి వాణిజ్య,వర్తక వ్యాపారులు తమ వద్ద పనిచేస్తున్న వారికి కూడ తమవంతు భాద్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు.

# సేవా పథంలో 20వ వార్డ్ కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు..

**విద్యార్థులకు అండగా, దివ్యాంగులకు తోడుగా..**

**వార్డు అభివృద్ధికి, పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత..**



వైరా నేటి శుభోదయ: 20వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఉంద్రు వరలక్ష్మి, ఉంద్రు శ్యాంబాబు ఆధ్వర్యంలో మానవత్వంతో కూడిన ఒక గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ "డాక్టర్ కాపా చంద్రకళ"డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో ఈ కార్యక్రమంజరిగింది .విద్యార్థులకు ప్రోత్సాహం అందించే విధంగావైరా మున్సిపాలిటీ శాంతినగర్ ఎస్టి కాలనీ తండాలోని ఎం పిపిఎస్ పాఠశాలలోచదువుతున్న విద్యార్థులకు పాఠశాలబ్యాగులను పంపిణీ చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే మార్గమని ఈ సందర్భంగాగుర్తుచేశారు.దివ్యాంగులకు ఊతం: నడవలేని స్థితిలో ఉన్న కేలోత్ చంద్రు అనేది వ్యాంగు డికివారిజీవనప్రమాణాలనుమెరుగుపరిచేందుకు వీల్చైర్‌నుఅందజేశారు.?అభివృద్ధిపై హామీ: ఈ సందర్భంగా" డాక్టర్ కాపా మురళీకృష్ణ "మాట్లాడుతూ.. రాబోయే ఐదుసంవత్సరాలకాలపరిధిలో 20వవార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మరియువార్డు అభివృద్ధికొరకుపూర్తిస్థాయిలో సహకరిస్తానని ప్రకటించారు.:? ఈకార్యక్రమంలోస్కూల్. హెడ్ మాస్టర్ రామకృష్ణ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ?వంకాడోత్ బిక్య, గుగులోత్ లక్ష్మీ బాయి, ఎస్ కె. రహీం (పండు), తేజవత్ నాగేశ్వరరావు, గడసందుల దర్గయ్య, కొర్ర వెంకటేశ్వర్లు, బానోత్ కృష్ణ బాబు, తేజవత్ బాలమ్మ, వంకాడోత్ మని,భూక్యాలక్ష్మితదితరులుఈసేవలోభాగస్వాములయ్యారు.

# కొత్తగూడెం నూతన కార్పోరేటర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




ఖమ్మం, నేటి శుభోదయ ::: కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ లో విజయం సాధించిన బీఆర్ఎస్ కార్పోరేటర్లు 8మంది సోమవారం మధ్యాహ్నం పదవీ ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వారికి ఒక ప్రకటనలో హృదయపూర్వక



శుభాకాంక్షలు తెలిపారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగాలని,సమస్యల పరిష్కారానికి నిబద్ధత, అంకితభావంతో పని చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కార్పోరేటర్లను కోరారు.ప్రమాణ స్వీకారం సందర్భంగా కార్పోరేటర్లు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు.పదవీ ప్రమాణం చేసిన కార్పోరేటర్లను స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ,బీఆర్ఎస్ నాయకులు అభినందించారు, శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా కార్పోరేటర్లను బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఘనంగా ప్రవళిక మనోజ్ కల్యాణ వేడుక...

**ఆశీర్వదించిన ప్రముఖులు..**



మంచిర్యాల ఫిబ్రవరి 23, నేటి శుభోదయ బ్యూరో : పెద్దపల్లి జిల్లా గోపయ్య పల్లి గ్రామానికి కి చెందిన బోయిని కొమురయ్య లక్ష్మి దంపతుల కుమార్తె ప్రవళిక- మనోజ్ ల వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఎండపల్లి లోని జేపీఆర్ కన్వెన్షన్ హాల్ వేదిక గా వేదపండితులు,ఆశీర్వచనాలు,బంధుమిత్రులు, ప్రముఖ రాజకీయ నాయకులు విచ్చేసి నూతన వధూ వరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకలో బీసీ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకురాలు, లేడీ సింగం, బీజేపీ రామగుండం అసెంబ్లీ ఇంచార్జి కందుల సంధ్యా రాణి, పోషం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు.వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత, చెన్నూరు ఎక్స్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు హాజరై కుటుంబ సభ్యులు తో సందడి చేశారు. అభిమానులు సెల్ఫీల తో హోరెత్తించారు. అనంతరం గోపయ్య పల్లె లో నూతన వధూవరులతో చిన్నారులు,పెద్దలు ఆట పాటలతో హుషారు నృత్యాలు చేశారు. ప్రవళిక సోదరీమణులు మౌనిక -సాగర్, రవళి -మల్లేష్, సితార, శ్రీతని, అయాన్, శ్రియాన్స్ తదితరులు వివాహ వేడుకల్లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. మంచిర్యాల కు చెందిన ఆరాధ్య క్యాటరరస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వంటకాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి.

# రూ.549.95 కోట్ల సైబర్ క్రైమ్ ప్రధాన నిందితుడు లొంగుబాటు

**పూర్తి స్థాయిలో విచారిస్తున్న పోలీసులు**




ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: హైదరాబాద్ కేంద్రంగా మ్యాట్రిమోనీ, పెట్టుబడి, రివార్డ్ పాయింట్స్, వంటి వివిధ మార్గాల ద్వారా సైబర్ మోసాలకు పాల్పడుతున్న నిందితుల ముఠాను ఈ ఏడాది జనవరి 11న పెనుబల్లి మండలం వీఎం.బంజర పోలీసులు మొత్తం 24 మందికి గాను 18 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారిలో ప్రధాన నిందితుడిగా ఉన్న సత్తుపల్లికి చెందిన ఉడతనేని వికాస్ చౌదరి ఖాతాలో రూ. 80.41 కోట్లు, ఆయన భార్య మేడ భానుప్రియ ఖాతాలో రూ. 45.62 కోట్లు, బామ్మర్ది అయిన మేడ సతీష్ ఖాతాలో రూ. 135.48 కోట్లు, బొమ్మిడాల నాగలక్ష్మి ఖాతాలో రూ. 81.72 కోట్లు, కరీంనగర్‌కు చెందిన తాటికొండ రాజు ఖాతాలో రూ. 92.54 కోట్లు, మొత్తంగా రూ.435.73 కోట్ల రూపాయలు వీరి ఖాతాల్లోకి పంపాడు. నిందితుడు గత రెండు నెలలుగా విదేశాలకు పారిపోయి తలదాచుకోగా పోలీసులు దర్యాప్తులో భాగంగా విఫలప్రయత్నం చేయటంతో ఎట్టకేలకు సోమవారం ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్ ఎదుట నిందితుడు ఉడతనేని వికాస్ చౌదరి లొంగిపోయాడు.

### పూర్తి స్థాయిలో విచారిస్తున్న పోలీసులు

రూ.549 కోట్ల రూపాయల సైబర్ క్రైమ్ కేసులో 18 మందితో పాటు ఇప్పటికే పోట్రు ప్రవీణ్, పోట్రు మనోజ్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా మూడువ ప్రధాన నిందితుడిగా ఉన్న ఉడతనేని వికాస్ చౌదరి అరెస్ట్‌తో 21మంది ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. మరో ముగ్గురు నిందితులు అరెస్ట్ కావాల్సి ఉంది. మూడవ ప్రధాన నిందితుడిగా ఉన్న ఉడతనేని వికాస్ చౌదరి అరెస్ట్‌తో నాలుగు ఖాతాలకు తరలిన రూ.435.73. నగదు లావాదేవీల చిక్కుముడి వీడినట్లేనని పోలీసులు భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్ ఎదుట లొంగిపోయిన సైబర్ క్రైమ్ నిందితుడు ఉడతనేని వికాస్ చౌదరిని అదుపులోకి తీసుకొని సత్తుపల్లి, వీఎం. బంజర పోలీస్ స్టేషన్‌కు తరలించి పోలీసులు పూర్తిస్థాయిలో కేసును విచారిస్తున్నారు.

# ప్రాణాలను హరిస్తున్న ద్రాక్ష పండ్లు - సైంటిస్టుల హెచ్చరికలు



హైదరాబాద్, అమరావతి, నేటి శుభోదయ ::: వేసవి వచ్చేస్తుంది. ఈ కాలంలో ఆకుపచ్చ, నల్ల ద్రాక్షలు మార్కెట్లో పుష్కలంగా కనిపిస్తాయి. కానీ ఈ ద్రాక్షపై హానికరమైన రసాయనాలు ఉంటాయని మీకు తెలుసా? దిగుబడిని పెంచడానికి, కీటకాల నుంచి పంటను కాపాడటానికి ఉపయోగించే పురుగుమందులు మార్కెట్లో కొనే ద్రాక్షపై కూడా దండిగా ఉంటాయి. ద్రాక్షను నీటితో కడగడం ద్వారా వీటిని సురక్షితంగా తొలగించవచ్చా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. నిజానికి ద్రాక్షలు సన్నని తొక్కలను కలిగి ఉంటాయి. ఇవి గుత్తులుగా ఉంటాయి. దీంతో వాటిపై చల్లిన పురుగుమందులు ఖాళీలలో పేరుకుపోతాయి. ఆహార భద్రతా సంస్థల అధ్యయనాలు మార్కెట్లో అమ్మకానికి ఉన్న ద్రాక్షపై కూడా పురుగుమందులు తీవ్ర స్థాయిలో ఉన్నట్లు చూపించాయి. అంటే మార్కెట్ నుంచి తెచ్చిన వెంటనే ఇష్టమని ఈ పండ్లను నేరుగా తినకూడదన్నమాట. జాగ్రత్తలు తీసుకోవాలి. వాటిని కేవలం కుళాయి నీటిలో కడగడం వల్ల అన్ని రసాయనాలు తొలగిపోవు. ఒక లీటరు నీటిలో ఒక టీస్పూన్ ఉప్పు కలిపి ద్రాక్షను 15-20 నిమిషాలు అందులో నానబెట్టాలి. ఇది ద్రాక్షకు అంటుకున్న బ్యాక్టీరియా, రసాయనాలను బలహీనపరుస్తుంది. బేకింగ్ సోడా కలిపిన నీటిలో పండ్లు, కూరగాయలను 10-15 నిమిషాలు నానబెట్టడం వల్ల పురుగుమందుల పొరలు విచ్ఛిన్నం కావడానికి సహాయపడుతుందని వివిధ ఆహార అధ్యయనాలు చూపిస్తున్నాయి. ద్రాక్షను గెల నుంచి వేరు చేసి వాటిని 2-3 సార్లు శుభ్రమైన నీటిలో కడగాలి. ఇలా చేయడం వల్ల ఖాళీలలో పేరుకుపోయిన మురికిని తొలగిస్తుంది. కడిగిన తర్వాత శుభ్రమైన గుడ్డ లేదా టిష్యూ పేపర్‌తో తుడవడం వల్ల అదనపు తేమ తొలగిపోతుంది. చాలా మంది పండ్లను నేరుగా రిఫ్రిజిరేటర్‌లో పెడతారు. కానీ వాటిని కడగకుండా రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే రసాయనాలు మరింత వ్యాప్తి చెందుతాయి. కాబట్టి కొనుగోలు చేసిన తర్వాత ముందుగా శుభ్రం చేయడం మంచిది. పిల్లలు, వృద్ధులు, రోగులకు అదనపు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

# టిటిడి కి ఇరవై ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు

**మంత్రి తుమ్మల సమక్షంలో సిఎం రేవంత్ రెడ్డి ని కలిసిన రావూరి దంపతులు**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో గల ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరంలో గల 15 వ డివిజన్ పరిధిలోని అల్లీపురం లో టిటిడి కి ఇరవై ఎకరాల భూమిని కేటాయిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని డివిజన్ కార్పొరేటర్ రావూరి సైదాబాబు దంపతులు సిఎం ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి తుమ్మల తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇరువురి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావూరి సైదాబాబు, రావూరి కరుణ తదితరులు ఉన్నారు.

నేటి శుభోదయ
తెలుగు దినపత్రిక
మంగళవారం - 24 - ఫిబ్రవరి - 2026

## నా రాజకీయ గురువు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నే

### " నేటి శుభోదయ " తో ఏదులాపురం మునిసిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత ఆనంద్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నా రాజకీయ జీవితంలో గురువు ఉన్నారంటే అది తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాత్రమే అని ఏదులాపురం మునిసిపల్ ఛైర్పర్సన్, మునిసిపాలిటీ పరిధిలో గల 23 వ డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీతో విజయం సాధించి ఛైర్పర్సన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె " నేటి శుభోదయ " ప్రతినిధి "మాధవరావు యెగినాటి" కి ఇచ్చిన తొలి ఇంటర్వ్యూ లో అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.



తాను తన భర్త ఆనంద్, పిల్లల విషయంలో ఎంతో అభిమానం తో ఉంటానో అదే తీరును అవలంబిస్తూ పాలక వర్గం, తనకు నిత్యం సహకరించే అభిమానులు, రాజకీయ నాయకుల సలహాలు, సూచనలను అనుసరించి పారదర్శకంగా పాలన సాగించడమే తన మొదటి లక్ష్యం అని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మార్క్ ఉండే విధంగా పేదల సంక్షేమం కోసం నిత్యం సహకరించే అవకాశం తనకు ఇవ్వడం నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం వారికి తాము రుణపడి ఉంటానని చెప్పారు. ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో గల అధికారులు, సిబ్బంది సహకారంతో తో అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని చెప్పారు. అభివృద్ధి విషయంలో మాత్రం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారమే తాను మొదటి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతాను అని తెలిపారు. తనకు నిత్యం సహకరించే వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## జనగణన శిక్షణకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

నంద్యాల,ఫిబ్రవరి 23:- జిల్లాలో నిర్వహించనున్న జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ నెల 24, 25, 26 తేదీలలో మూడు రోజులపాటు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జనగణన శిక్షణ కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, శిక్షణ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరై, అందించే మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమం అయ్యలూరు మెట్టలోని ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించబడుతుందని, ప్రతిరోజూ ఉదయం 9.00 గంటలకల్లా హాజరు కావాలని స్పష్టం చేశారు. అధికారులకు ఎటువంటి సెలవులు లేదా మినహాయింపులు అనుమతించబడవని తెలిపారు. జిల్లా కలెక్టర్ (ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్), జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సబ్ డివిజనల్ స్థాయి ఆర్డీఓలు, సబ్ కలెక్టర్లు, మండల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ శిక్షణకు హాజరుకావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం 164 మంది అధికారులను మూడు బ్యాచ్‌లుగా విభజించి, పూర్తి స్థాయి ఆన్‌లైన్ మరియు హ్యాండ్స్-ఆన్ విధానంలో శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా సిఎంఎంఎస్ యాప్ ద్వారా ఎన్యుమరేటర్లకు ఆర్డర్లు జారీ చేయడం, బ్లాక్‌ల విభజన, డేటా నమోదు విధానం వంటి కీలక అంశాలపై రాష్ట్ర స్థాయి బృందం ప్రత్యక్షంగా శిక్షణ అందించనుందని కలెక్టర్ తెలిపారు. జనగణన వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, శిక్షణలో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## డాక్యుమెంట్ అప్‌లోడింగ్ లో వేగం పెంచండి

నంద్యాల, ఫిబ్రవరి 23 :- జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో అధికారులు మరింత బాధ్యతతో, వేగవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈపీటీఎస్(ఎలక్ట్రోనిక్ ప్రాసెసింగ్ ఆఫ్ టాక్సెస్ అండ్ సర్వీసెస్) అప్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతి సోమవారం ప్రత్యేకంగా ఈ అంశంపై సమీక్షిస్తానని అధికారులకు సూచించారు. డాక్యుమెంట్ సబ్మిషన్ లక్ష్యాన్ని 13 లక్షల నుండి 15 లక్షలకు పెంచినట్లు తెలిపారు. పెరిగిన లక్ష్యాన్ని సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ప్రతి మండల స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే పూర్తి చేయడానికి ఈ నెల 28 చివరి తేదీగా నిర్ణయించబడిందని పెండింగ్ లో ఉన్న లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ఆదేశించారు. గడువు లోపు సర్వే పూర్తి చేసి వివరాలను సమగ్రంగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు, పారిశుద్ధ్యం, బస్సు సౌకర్యాలు వంటి మౌలిక సదుపాయాలు సరైన రీతిలో కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను అనుమతించవద్దని స్పష్టంగా ఆదేశించారు. ఉద్యోగుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఐజిఓటీ కోర్సులను ఏర్పాటు చేసిందని....ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కనీసం 40 ఐజిఓటీ ఆన్‌లైన్ కోర్సులను పూర్తి చేసి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందుబాటులో ఉన్న వాట్సాప్ సేవలను ప్రజలకు విస్తృతంగా తెలియజేసి, ఎక్కువ మంది వినియోగించుకునేలా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించి 3,330 ఖాతాలు ఈ-కెవైసీ ప్రక్రియ చేయాల్సి ఉందని ఈ నెల 27వ తేదీలోగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను సమయపాలనతో పూర్తి చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## 25న శ్రీకాకుళంలో జాబ్ మేళా

### డీ-మార్ట్, ఫ్యూషన్ ఫైనాన్స్ సంస్థల్లో ఉద్యోగాలకు అవకాశం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 23: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో ఈ నెల 25న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పథక సంచాలకులు పి. కిరణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ సంస్థలైన డీ-మార్ట్, ఫ్యూషన్ ఫైనాన్స్‌లో అసోసియేట్, క్యాషియర్, పర్చేజ్ ఆఫీసర్, రిలేషన్‌షిప్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఈ ఎంపికలు జరుగుతాయి. 10వ తరగతి ఆపై అర్హత కలిగి, 19 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ. 16,000 నుండి రూ. 26,000 వరకు వేతనం లభిస్తుంది. డీ-మార్ట్ ఉద్యోగులకు హైదరాబాద్‌లో, ఫ్యూషన్ ఫైనాన్స్ ఉద్యోగులకు శ్రీకాకుళంలో పని ప్రదేశాలు ఉంటాయి. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అప్‌డేటెడ్ బయోడేటాతో బుధవారం ఉదయం 9:30 గంటలకు శ్రీకాకుళంలోని నెహ్రూ యువ కేంద్రం వద్దకు హాజరుకావాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 7989744612, 8106945415 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని పి.డి. తెలిపారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

### పెండింగ్ కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు చొరవ చూపాలి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 23: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మార్చి 14న జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక జిల్లా కోర్టు భవనంలో లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ద్వారా ఉభయ పక్షాల మధ్య సయోధ్య కుదిర్చి, దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ కేసులను తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. 'రాజీయే రాజమార్గం' అని, దీనివల్ల ఇరు వర్గాలూ విజయం సాధించినట్లవుతుందని, భవిష్యత్తులో వారి మధ్య సత్సంబంధాలు నెలకొంటాయని పేర్కొన్నారు. మోటారు వాహన ప్రమాద కేసుల్లో ఇన్సూరెన్స్ కంపెనీలు సానుకూలంగా స్పందించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చాలని జడ్జి కోరారు. పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు పోలీసు యంత్రాంగం కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ అదనపు జిల్లా జడ్జి పి. భాస్కరరావు, మూడవ అదనపు జిల్లా జడ్జి సిహెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి ఎస్.ఎల్. ఫణి కుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె. హరిబాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. శ్రీధర్, అదనపు ఎస్పీ కె.వి. రమణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వినతులు స్వీకరిస్తూ.. బాధలకు భరోసా ఇస్తూ..



శ్రీకాకుళం,ఫిబ్రవరి 23 : కింజరాపు ఎర్రంనాయుడు 69 వ జయంతి సందర్భంగా నిమ్మాడ లో పర్యటించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.. జయంతి కార్యక్రమాల అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జయంతి సందర్భంగా వేలాదిమందితో నిమ్మాడ పరిసరాలు కిక్కిరిసిపోగా.. వందలాదిమంది వినతులను సైతం కేంద్ర మంత్రికి చేరవేశారు. ఓపికగా వాటన్నిటినీ స్వీకరించిన రామ్మోహన్ నాయుడు.. వారికి భరోసా కల్పించారు. అవసరమైన వాటికి సత్వర పరిష్కారం అందిస్తూ.. మిగిలిన వాటిని సంబధిత అధికారులకు పరిష్కారంకై సమాచారం ఇచ్చారు.

## తుడుం సమీరా ఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి

### బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, సర్పంచ్ బానోతు కొండ, పాలకవర్గ సభ్యులు

బోనకల్, ఫిబ్రవరి 23 :: **(నేటి శుభోదయ):** మండల కేంద్రంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శుక్రవారం ఫిబ్రవరి 20వ తేదీన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తుడుం సమీరా కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సర్పంచ్




, ఉప సర్పంచ్ , పాలకవర్గ సభ్యులతో కలిసి కళాశాలకు వెళ్లి జరిగిన ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని , తల్లిదండ్రులకు , చదువు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అనంతరం హైదరాబాదులో చికిత్స పొందుతున్న విద్యార్థిని తుడుం సమీరా, ఆమె తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించి సరైన వైద్యం




అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమీరాతో ఉపసర్పంచ్ కొండ ఫోన్లో మాట్లాడుతూ ఎలా జరిగిందని అడగగా తను ఎగ్జామ్ లో ఫెయిల్ అవుతానని భయంతో దూకాన ని తెలిపింది అన్నారు.

### ప్రిన్సిపాల్ పద్మావతి నీ వివరణ...

విద్యార్థిని సమీరాను కళాశాల సిబ్బంది ఎటువంటి ఇబ్బంది కలిగించలేదని అన్నారు. ఇటీవల జరిగిన ప్రీ ఫైనల్ ఎగ్జామ్ లో ఫిజిక్స్ సబ్జెక్టులో ఆమెకు 2 మార్కులే వచ్చాయని అన్నారు. కానీ సమీరా ఎగ్జామ్ పేపర్ పై తనే టిక్కులు పెట్టుకొని 42 మార్కులుగా దిద్దుకున్నదని అన్నారు. అలా దిద్దుకుంటే రానున్న ఫైనల్ ఎగ్జామ్ లో ఫెయిల్ అవుతావని లెక్చరర్ అన్నారు. దీనితో తను నిజంగానే ఫెయిలవుతానని మనసులో పెట్టుకొని క్లాస్ జరుగుతుండగా వాష్ రూమ్ కి వెళ్ళొస్తానని బయటకు వెళ్లి కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

### బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ...

కళాశాల భవనం పై దూకి ఆత్మహత్యకు పాల్పడిన సమీరాకు హాస్పిటల్లో సరైన వైద్యం అందించి, తను పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని, మంచి చదువులు చదివించి విద్యార్థులకు ఉన్నత స్థాయికి చేరిస్తే తమకు కూడా మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని, ఆ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కళాశాల సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఆశిస్తున్న వికారాబాద్ పట్టణ వాసులు

### బీజేఆర్ చౌరస్తాలో మురుగు నీరునిల్వ
### డ్రైనేజ్ మ్యాపింగ్ లేకపోవడం
### ట్రాఫిక్ నియంత్రణ కష్టాలు
### జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలల కొరత
### విద్యారంగంలో వెనుకబాటు
### మేధావులు విద్యావంతుల మౌనం
### మౌళిక సదుపాయాలు కొరత
### మూసుకుపోయిన మోరీలు
### వచ్చిన విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలించడం




నేటి శుభోదయ వికారాబాద్ 23 ఫిబ్రవరి : వికారాబాద్ మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు కొనసాగకపోవడం పట్టణంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో ప్రకటించిన ప్రణాళికలు, మౌలిక సదుపాయాల హామీలు ఇంకా పూర్తిగా అమలు కాకపోవడంతో అనేక వార్డుల్లో పెండింగ్ పనులు పేరుకుపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజ్, నీటి పారుదల వంటి ప్రాథమిక అవసరాలపై స్పష్టమైన పురోగతి లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది.పట్టణానికి కేంద్ర బిందువుగా ఉన్న ప్రధాన బీజేఆర్ చౌరస్తాలో మురుగునీరు నిల్వ ఉండటం తీవ్రమైన సమస్యగా మారింది. డ్రైనేజ్ లైన్లు సరిగా పనిచేయకపోవడం, మోరీలు మూసుకుపోవడం వల్ల నీరు నిలిచిపోతూ దుర్గంధం వెదజల్లుతోంది. ఇది ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారడమే కాకుండా వ్యాపారాలు, రవాణాపై కూడా ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారి రహదారులు మురుగునీటి ప్రవాహాలుగా మారుతున్నాయి. ఈ సమస్యకు మూల కారణం పాత డ్రైనేజ్ వ్యవస్థ, సమయానికి శుభ్రపరిచే చర్యలు లేకపోవడం, కొత్తగా పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు విస్తరించకపోవడం అని స్థానికులు భావిస్తున్నారు. సమగ్ర ప్రణాళిక లేకపోవడం వల్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు ఇబ్బంది పడుతున్నారని కూడా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వివిధ వార్డుల్లో రోడ్ల మరమ్మత్తులు, వీధిదీపాల ఏర్పాటు, కాల్వల నిర్మాణం, పార్కుల అభివృద్ధి వంటి పనులు ప్రారంభమై నిలిచిపోయిన ఉదాహరణలు కనిపిస్తున్నాయి. ఈ పెండింగ్ పనులు ప్రజల రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తూ అభివృద్ధి వేగాన్ని తగ్గిస్తున్నాయి. ముఖ్యంగా మూసుకుపోయిన మోరీలు, చెత్త నిర్వహణలో లోపాలు పట్టణ పరిశుభ్రతపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. పట్టణ అభివృద్ధిపై విద్యావంతులు, మేధావులు, రాజకీయ నాయకులు స్పష్టమైన స్పందన ఇవ్వకపోవడం మరో ముఖ్య అంశంగా కనిపిస్తోంది. ఇతర జిల్లాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుండగా వికారాబాద్‌లో మాత్రం అదే స్థాయి పురోగతి లేకపోవడం ప్రజల్లో నిరాశ కలిగిస్తోంది. సమన్వయం లోపం, దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం దీనికి కారణాలుగా చెప్పవచ్చు. వికారాబాద్ ముఖ్య పట్టణంగా ఉన్నప్పటికీ ఉన్నత విద్యాసంస్థలు తక్కువగా ఉండటం వల్ల విద్యార్థులు హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలపై ఆధారపడాల్సి వస్తోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాలలు లేకపోవడం జిల్లాకు పెద్ద లోటుగా భావించబడుతోంది. దీంతో విద్యార్థులు ఆర్థిక, ప్రయాణ భారం భరించాల్సి వస్తోంది. అదేవిధంగా పట్టణంలో ఉండాల్సిన విద్యా వసతి గృహాలకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇది విద్యా అవకాశాలపై మాత్రమే కాకుండా స్థానిక ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతోంది. మొత్తంగా చూస్తే వికారాబాద్ పట్టణంలో డ్రైనేజ్ సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, విద్యా మౌలిక సదుపాయాల లోపం వంటి అంశాలు సమగ్ర అభివృద్ధికి అడ్డంకులుగా నిలుస్తున్నాయి. దీర్ఘకాలిక ప్రణాళికలు, సమన్వయంతో కూడిన చర్యలు సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో రైల్

### ఉద్యోగులు, పింఛనర్లకు భారీ హెల్త్ పాలసీ
### కేబినెట్ నిర్ణయాలు
### వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం తెలంగాణ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది. ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1ను ఎల్ అండ్ టీ నుంచి ప్రభుత్వం పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించిందన్నారు. దీని కోసం రూ.13,000 కోట్ల అప్పుల స్వీకరణకు, రూ.2,100 కోట్ల వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ ప్రక్రియను మార్చి 31, 2026 లోపు పూర్తి చేయాలని, రాబోయే ఫేజ్ 2, 3 ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వ వాటాతో నిర్మించాలని తీర్మానించడం జరిగిందన్నారు.ఉద్యోగులు, పింఛనర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం చారిత్రాత్మకమైన 'క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్'ను ప్రకటించిందని పేర్కొన్నారు. దాదాపు 7.56 లక్షల మందికి సింగరేణి, జెన్‌కో తరహాలో రూపాయి ఖర్చు లేకుండా రూ.1.25 కోట్ల వరకు ప్రయోజనం చేకూరేలా బీమా పాలసీని అందుబాటులోకి తేవాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు 60 ఏళ్ల లోపు సహజ మరణం పొందితే అదనంగా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని తీర్మానించామన్నారు. అలాగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలను మార్చి 16 నుంచి 30 వరకు నిర్వహించాలని, మార్చి 20న శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని కేబినెట్ ఖరారు చేసిందన్నారు. మౌలిక సదుపాయాలు, భూ కేటాయింపులు, రహదారుల విస్తరణ వంటి విషయాల్లోనూ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. కోహెడలో 239 ఎకరాల్లో అంతర్జాతీయ పండ్ల మార్కెట్, ఖమ్మంలో టీటీడీకి 20 ఎకరాలు, మహబూబాబాద్ జెఎన్టీయు కాలేజీకి 70 ఎకరాల భూమిని కేటాయించాలని నిర్ణయించామన్నారు. వందేళ్ల నాటి మంజీరా, ఉస్మాన్ సాగర్ పైపులైన్ల స్థానంలో కొత్తవి నిర్మించాలని, డేటా సెంటర్ల కోసం 300 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పాలసీని అమలు చేయాలని కేబినెట్ సమావేశంలో ఆమోదించామన్నారు. సామాన్యులకు మెరుగైన వైద్యం కోసం వైద్య విధాన పరిషత్‌ను 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ సంస్కరణలకు శ్రీకారం చుట్టామని ప్రకటించారు. జిహెచ్ఎంసీ పరిధిలోని రోడ్ల విస్తరణలో భాగంగా 42 ఎకరాల డిఫెన్స్ భూమికి బదులుగా 153 ఎకరాల భూమిని ఇచ్చి భూసేకరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620